

## పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ౯౦ రోజుల పాటు మధ్యవర్తిత్వం డ్రైవ్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్

16 లో..


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 18, జూలై 2025 16 పేజీలు


# పెదవాగు గోదాట్లో కలిసి.. నేటికి ఏడాది

## గాలికొదిలేసిన తెలుగు రాష్ట్రాలు

- ఒక్కపైసా విదల్చని ఆంధ్రా
- విభజన చట్టపు వంతులతో మొండికేసిన తెలంగాణా
- ఎపి ఇవ్వకున్నా బాగుచేస్తామన్న ఇరిగేషన్ పతా లేదు
- బాధ్యులపై చర్యలంటూ నీటిపారుదల నాటకాలు
- అక్కరకు రాని జాతీయ ఎస్‌టి కమీషన్ శ్రమ
- పోలవరం ముంపు వంకతో చేతులెత్తేసిన పొరుగు పాలకులు
- నాటి వార్త నేటి నిజం



2 లో..

అశ్వారావుపేట/ప్రభాతవార్త

వేలాది రైతు కుటుంబాల ఆకలితీర్చి కామధేనువైన "పెదవాగు ప్రాజెక్ట్" గోదాట్లో కలిసి సరిగ్గా నేటికి ఏడాది. 2024 జూలై 18 తెల్లారి 19 వతేదీవచ్చేసరికి, దివంగత ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఎంతో శ్రద్ధతో కట్టించిన అన్నంగిన్నె నామరూపాల్లేకుండా వరదల్లో కొట్టుకుపోయింది. దీని బాగుచేత ఈరోజుకి జరగలేదు. ఇటు తెలంగాణా అటు ఆంధ్రా ఈ రెండు రాష్ట్రాలు.,ఎవరికివారు వంతులు వేసుకుంటూ కాలాన్ని సాగదీశారు. ఇకపై ఈ రిజర్వాయర్ తిరిగి రైతు చేతికి అందుతుందనే నమ్మకం పూర్తిగా పోయింది. నిలువునా నీటిపాలైపోతే అందుకు నీటిపారుదల శాఖ సంఘటన జరిగిన మొదటి పదిపదిహేనురోజుల్లో నానా హంగామా చేసింది. ఇంకేముందీ.,ఇందుకు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకుంటామంటూ పదే పదే ప్రకటనలిస్తూ.,ప్రజల ఆలోచనల్ని తాత్కాలికంగా మళ్ళించేందుకు తంటాలు పడ్డారు. చివరికి అదేం లేదు. ఒకవేళ ఎవరినైనా బాధ్యుల్ని చేసి సస్పెండ్ చేస్తే మాత్రం ఆ అధికారులేంచేస్తారు. అసలు ముందునుంచే దీనిపట్ల నిర్లక్ష్యం వహించిన ఉన్నతస్థాయి అధికారులదే ఈ పాపమంతా. సరే దీన్నలా కాసేపు పక్కన పెడితే పెదవాగు సర్వనాశనమైన 2024 జూలై 18 నుంచి ఈరోజు



## ఏపీ వాటా లేకున్నా పెదవాగు పునరుద్ధరణ

- రిజర్వాయర్‌లో అప్రోచ్‌లు కొట్టి కథ నడుపుతాం
- ఈసారి అలుగు డిజైన్ అనివార్యం
- ఆంధ్రా ఆయకట్టు అంతా పోలవరంలో కలవలేదు
- జిఆర్ఎంబి కీ దీనికీ ఎలాంటి సంబంధం లేదు
- డ్యాం సేఫ్టీ నిపుణల సమక్షంలో ప్రభాతవార్తతో ఇంజనీర్ల బృందం

16వ పేజీలో...




2 లో..

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే.. ప్రభుత్వ ధ్యేయం

- సత్తుపల్లిలో స్వయం సహాయ సంఘాలకు 5 కోట్ల 65 లక్షలు వడ్డీ లేని రుణాలు
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే

సత్తుపల్లి జూలై 17 ప్రభాతవార్త

ఇందిరమ్మ పాలనలో రాష్ట్రంలో కోటి మంది మహిళల లను కోటీశ్వరులను చేయటమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఇందులో భాగంగా ప్రతి ఏటా 20వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సత్తుపల్లి పట్టణంలోని ఏంసూరు రోడ్ లో ఉన్న రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ స్థాయిలో గురువారం ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో ముఖ్యఅతిథిగా మంత్రి పొంగులేటి, హాజరై పై విధంగా అన్నారు. సభ్యులకు 4819స్వయం సహాయక సంఘాల సభ్యులకు, 5 కోట్ల 65 లక్షల



2 లో..

## అభివృద్ధి పనులు.. సకాలంలో పూర్తి చేయాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- 37వ డివిజన్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

ఖమ్మం కార్పొరేషన్ జూలై 17 ప్రభాతవార్త

నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి తుమ్మల గురువారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 37వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ

## పెదవాగు గోదాట్లో కలిసి నేటికి ఏడాది

**(మొదటి పేజీ తరువాయి..)**

దాకా రెండు తెలుగు రాష్ట్రాల నాయకులు, అధికారులు ఆడిన నాటకాలు అన్నీ ఇన్నీకావు. వాటన్నింటినీ ఒక్కసారి సింహావలోకనం చేసుకుంటే వీళ్ళకి ప్రజల పట్ల రైతుల పట్లా ఎంత చిత్తశుద్ధి ఉందో తెలిసిపోతుంది.

**ఎపి వాటా లేకున్నా ప్రాజెక్ట్ నిలబెడతామన్న ఇరిగేషన్**

ప్రాజెక్ట్ తెగిపోయిన ఐదవ రోజు అంటే 23.07.2024 తేదీన సిఈ శ్రీనివాసరెడ్డి, ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, ఈఈ సురేష్‌కుమార్, జాతీయడ్యాం సేఫ్టీ అథారిటీ నుంచి హైలెవెల్ డెలిగేట్ ప్రమీల ల బృందం మందలపల్లిలో ప్రత్యేక సమావేశం పెట్టి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా వీరిని కలిసిన ప్రభాతవార్తతో ఇంజనీర్లు మాట్లాడుతూ.,ఆంధ్రా వాళ్ళు మరమ్మతులకోసం వారి వాటా ఇవ్వకున్నా తెలంగాణా నుంచే అవసరమైన సమస్త ఖర్చు పెట్టి పని పూర్తిచేస్తామన్నారు. అదేంటీ 85శాతం ఎపి ఇవ్వాలి కదా.,మరి అంత షేర్‌ని మనమెలా భరిస్తాం అంటూ ప్రభాతవార్త ఆనాడే ప్రశ్నించింది. పైగా ఈ ప్రాజెక్ట్‌కింద ఆంధ్రా వాళ్ళకి ఉన్న సాగు ప్రాంతమంతా 80శాతానికి పైగా పోలవరం ముంపులో కలుస్తున్నందున, ఈవంకతో అసలు ఆ రాష్ట్రం ఒక్కరూపాయి అయినా ఇస్తుందా అనే సంశయాన్నీ మేం వ్యక్తం చేయగా., ఈరోజున అదే నిజమైంది. ఒక్కపైసా ఎటునుంచీ రాలేదు. రింగ్‌బండ్ కోసం రూ.3కోట్ల చిల్లర వెచ్చించామని, దానికి ఇంతదాకా పాలనా అనుమతులే లేవని, ఇక బిల్లుల సంగతి సరేసరి అంటూ కాంగ్రెస్ లీడర్లు పెదవి విరుస్తున్నారు. ఎపి ఇవ్వాల్సిన 85శాతం వాటా ఇవ్వడానికి వాళ్ళు అసలు ముందుకే రావడంలేదు రారు కూడా. ఏడాది పాటు సాగిన తంతు ఈ విధంగా ఉంది

**పాలకుల హడావిడే తప్ప పనులు శూన్యం**

ప్రాజెక్ట్ నాశనమైనరోజు మొదలు నిన్న మొన్నటిదాకా రెండు రాష్ట్రాల పాలకులు అధికారులూ ఎన్ని ఫీట్లు చేశారో చెప్పడానికి వీల్లేదు. రోజుకో టీం ఇక్కడికి రావడం.,ఇంకేముందీ రెండు రాష్ట్రాలూ కలిసికట్టుగా జట్టుకట్టి మరీ ఎన్నికోట్లు ఖర్చయినా పునరుద్ధరించడం జరుగుతుందంటూ మామూలు ప్రగల్భాలు పలకలేదు. చూసేవాళ్ళకైతే అమ్మో ఇంకేముంది పనులు చకచకా జరిగిపోతాయనే భ్రమకలిగింది. పైసా ప్రయోజనం లేదు. ఇప్పుడున్న మూడు గేట్ల స్థానే మరో రెండు పెంచి మొత్తం ఐదు గేట్లు చేసిపారేస్తామన్నారు. వరదల్లో ధ్వంసమైన కరకట్టని, కాలువల్నీ పూర్తిస్థాయిలో సరిచేస్తామన్నారు. ఇందుకోసం రూ.100 కోట్ల అంచనాల్ని తెలంగాణా సిద్ధంచేసిందామధ్యన. ఎపి ముఖ్యమంత్రిని కలిసి ఇందులో రూ.85కోట్లు వాళ్ళిచ్చేలా ఒప్పించేస్తామని డబ్బా కొట్టుకున్నారు. ఈమధ్యలో మాజీ మంత్రి జలగం ప్రసాదరావు జోక్యంతో ఈఏడాది మార్చిలో జాతీయ ఎస్‌టి కమీషన్ వచ్చి పరిస్థితిని సమీక్షించింది. బిజెపి ఆధ్వర్యంలోనిది కదా, రెండు రాష్ట్రాలనూ సమన్వయపరుస్తారనే ఆశ అందరిలో కలిగింది. ఆ మేరకు ప్రయత్నం కొంత సఫలమై.,ఎపి తెలంగాణాలు ఏప్రిల్లో హైద్రాబాద్‌లో కలిసి కూర్చున్నాయి. రూ.100 కోట్లయితే కుదరదు గానీ ఇంకో మాట చెప్పమన్నారు. ఈ ప్రతిపాదన మారిపోయింది. రూ.100 కోట్లతో బాగుచేతల్లా కేవలం గండి పూడ్చడానికే పరిమితమైంది. దీనికైతే కేవలం రూ.19.20 కోట్లు మాత్రమే సరిపోతుందని రెండు రాష్ట్రాల ప్రతినిధులూ చంకలు గుద్దుకుని ఎవరి ఇళ్ళకు వాళ్ళు వెళ్ళిపోయారు. ఆ తర్వాత కథ మళ్లీ మొదటికొచ్చింది. ఎపి సర్కార్ పితలాటకం మొదలెట్టింది. ఇంజనీర్‌ఇన్ ఛీఫ్ వారి మెమో నెంబర్: డబ్ల్యుఆర్‌డి/35021/29/2017/ఐఎస్/ఇఎ/ తేది:08/5/2025 ద్వారా, ధవిళేశ్వరం సిఇ కి ఓ లేఖ పంపారు. "తెలంగాణా వారు పెదవాగు ప్రాజెక్ట్ గండి పూడ్చడానికి రూ.19.20 కోట్లు అంచనా అంటున్నారూ.,కేంద్ర జలవనరుల సంఘమేమో ఒకలక్షా నాల్గువేల క్యూసెక్కుల వరద వస్తుందని అంచనా వేశారన్నారూ., ఈ విషయాన్ని కొత్తగూడెం ఇరిగేషన్ వారే చెప్పారూ.,మరి అలాంటప్పుడు ఇప్పుడున్న మూడు గేట్లతో కేవలం గండి పూడిస్తే ప్రయోజనమేంటో పరిశీలించాలి" అంటూ మెలికేసిపారేశారు. పైగా ఎపి ఉన్నతాధికార్లు ఈ మెమోలో మరో అమాయకత్వాన్ని వెళ్ళబుచ్చారు. "ఈ 19.20 కోట్ల అంచనాలో ఎపి వాటా ఎంతో చెప్పాలేదు" అంటూ సన్నాయినొక్కులు నొక్కారు. అదేంటీ స్టేట్‌బైఫెరికేషన్ ఏక్ట్‌లోనే పెదవాగు షేర్ 85:15 నిష్పత్తితో ఉంది కదా. తెలియక అంటారో లేక వేళాకోళమో తెలియని దుస్థితి. దీంతో ఈ గండి పూడ్చే కార్యక్రమం కూడా లేదు. రూ.100 కోట్లతో పునరుద్ధరణ సంగతి దేవుడికెరుక.,రూ.19 కోట్ల పనికి కూడా ఠికాణా లేదు. పోనీ ఎపి ఇవ్వకున్నా తెలంగాణా పెట్టుకుంటుందా అంటే అదీ లేదు. వాళ్ళిస్తేనే తప్ప, వీళ్ళు ముందుకు రారు. ఇలా వంకలు పెట్టుకుంటూ ఇద్దరూ ముసుగుతన్ని పడుకున్నారు. ఇక దీనిబతుకింతేనంటూ రైతాంగం నొసలుచిట్లిస్తున్నది. పోలవరం ముంపులో మాకేం పని అనే అధికారిక గొణుగుళ్ళూ బయటికొస్తున్నాయి. ఇలా జరుగుతుందని ఆనాడే ప్రభాతవార్త చెప్పింది. పొల్లుపోకుండా అదే జరిగింది. ఇక దీని భవిష్యత్తు ఎవరికీ అవసరం లేనట్లేఉంది. కేవలం మన తెలంగాణా భూభాగానికి సరిపడే బాగుచేసుకుని అతి తక్కువ ఖర్చుతో పబ్బం గడుపుకునేలా ఆలోచన చేద్దామంటూ ఇప్పుడు మరో కొత్త ఆలోచన పుట్టుకొచ్చింది. ఇదెంతవరకూ సాధ్యపడుతుందో, దీనికి ఎన్ని అవాంతరాలు వస్తాయో చూద్దాం.



## నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

నిధులు రూ. 175 లక్షలతో రైల్వే స్టేషన్ దగ్గర్లో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలం లో పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు పెద్ద ఎత్తున నాటి, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్ల వెడల్పుతో నగరం సుందరంగాను, ప్రజలకు సౌకర్యవంతంగాను ఉంటుందన్నారు. రోడ్ల వెడల్పు తో ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయటమే ప్రభుత్వ ప్రభుత్వ ధ్యేయం

**(మొదటి పేజీ తరువాయి..)**

రూపాయలురాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ మహిళలు ఆర్థికంగా తన కాళ్లపై నిడబడాలని రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మహిళా సంఘాలు ఉన్నప్పటికీ ఇందులో కోటి మందిని చేర్చి వారికి వడ్డీ లేని రుణాలను ఇచ్చి వారిని కోటీశ్వరులు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా ఉందని పొంగులేటి అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పేదవాడికి ఒక్క ఇల్లు కట్టటానికి ముందుకు రాలేదని, తాము ఒక యాడాదిలో 4 లక్షల 50వేల ఇళ్లను,22 వేల 50 లక్షల కోట్లతోఇందిరమ్మ ఇల్లు పేదలకు మంజూరు చేశామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని మంత్రి అన్నారు. చాలా సంతోషంగా ఉందని, కదం తొక్కి, పెద్దఎత్తున మహిళలు సంబరాలకు వచ్చారని, అందరి దీవెనలు, ఆశీస్సులతో ఇందిరమ్మ ప్రభుత్వం 18 నెలలు పూర్తి చేసుకుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఆరా కొరా మంచి పనులను కొనసాగిస్తూ, ప్రజల కోరికలు తీరుస్తూ, ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ ముందుకు వెళుతున్నామని మంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పొందిన ఆడబిడ్డల కళ్ళలో ఆనందం చూస్తుంటే కొందరు ఓర్వలేక పోతున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల చేస్తుందని, ఎక్కడా కూడా నిధుల సమస్య లేదని అన్నారు. కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఉగాది నుండి 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని, మహిళల కోసం రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. పేదవాడి ఆరోగ్యాన్ని కాపాడాలని, రాజీవ్ ఆరోగ్య శ్రీ లబ్దిని 10 లక్షలకు పెంచామని మంత్రి అన్నారు. జూలై 12 నుంచి జూలై 21 వరకు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసి కరెంట్ వ్యాపారం నిర్వహించేలా, రైస్ మిల్లుల నిర్వహణ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆర్టిసి సంస్థకు అద్దె బస్సులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు మహిళల ద్వారానే చేపడుతున్నట్లు, ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులు, నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల మహిళా కమిటీలచే చేపడుతున్నట్లు మంత్రి అన్నారు. ప్రతి వ్యాపారంలో మహిళలను భాగస్వామ్యం కల్పిస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు 2 లక్షల రూపాయల లోన్ బీమా, 10 లక్షల రూపాయల ప్రమాద బీమా కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. పాఠశాల ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి సరఫరా చేస్తున్నామని, మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ ప్రతి మండలంలో అందించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. ఎమ్మెల్యే మట్టారాగమయిమాట్లాడుతూ, ద్వాక్రా గ్రూపుల నిర్మాణం గత ఇందిరమ్మ హయాంలోనే జరిగిందన్నారు. ఇప్పుడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి క్రింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సత్తుపల్లి నియోజకవర్గంలో 2200 క్రొత్త రేషన్ కార్డులు, 12 వేలకు పైగా రేషన్ కార్డుల్లో క్రొత్త సభ్యుల చేర్పు, కార్డులో ప్రతి సభ్యునికి 6 కిలోల సన్నబియ్యం, రైతు భరోసా, రైతు భీమా, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు కనీస మద్దతు ధర తో పాటు, 500 రూపాయల బోనస్, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు, సత్తుపల్లి కి అదనంగా మరో 1500 ఇందిరమ్మ ఇండ్లు, ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యేఅన్నారు.

కార్యక్రమంలోస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,జిల్లాలో ఆర్టీసీ బస్సులు, మహిళా మార్ట్, డెయిరీ షెడ్డులు, చాలా యూనిట్లు ఏర్పాటు చేశామని, ఇదంతా మహిళల పొదుపుతోనే సాధ్యమైందని అన్నారు.

కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అశ్విని, కుమారీలు తమకు మొదట విడత ఇందిరమ్మ ఇళ్ల డబ్బులు ఖాతాలో జమ అయ్యాయని చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు.

కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని 4819 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 68 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను, లోన్ భీమా క్రింద 45 మంది సభ్యులకు గాను రూ. 46.87 లక్షల చెక్కును సభ్యుల సంఘాలకు, ప్రమాద భీమా క్రింద ఇద్దరు సభ్యుల నామినీ ఖాతాల్లో 10 లక్షల చొప్పున 20 లక్షలు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ నియోజకవర్గంలో ఇందిరమ్మ పాలనలో జరిగే అభివృద్ధిని వివరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డీవో జయశ్రీ, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీలత, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, తహసిల్దార్ పున్నం సత్యనారాయణ, జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ చౌదరి, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, శివ వేణు, గాదె చెన్నారావు,కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, పింగళి శామ్యూల్, దొడ్డ శ్రీనివాసరావు, అధికారులు అనధికారులు మహిళల్లో హాజరైన వారిలో ఉన్నారు.

# ఇకపై సంక్షేమ వసతి గృహాలలో ఫేస్ రికగ్నిషన్ యాప్ అమలు

**సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదైతే సంబంధిత అధికారులను ఉద్యోగం నుండి తొలగిస్తాం.**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక.**





**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త జూలై 17** గురువారం ఉదయాదిత్య భవన్లో అన్ని సంక్షేమ శాఖల అధికారులు కేజీబీవీల ప్రత్యేక అధికారులు రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ ను మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఇక పై జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో ఫేస్ రికగ్నిషన్ యాప్ ను అమలు చేస్తామని, వార్డెన్లు ఫేస్ రికగ్నిన్షన్ యాప్ లో రానట్లయితే అలాంటి వారి జీతాన్ని నిలిపివేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. ఫుడ్ పాయిజన్ కేసులు నమోదైతే సంబంధిత ఉద్యోగులను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించేందుకు వెనకాడ బోమని హెచ్చ రించారు. హాస్టళ్లలో విద్యార్థులు అనారోగ్యం పాలు కాకుండా వార్డెన్లు వారిని సొంత పిల్లలుగా చూడాలని ,ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో పేద పిల్లలే ఉంటారని, ధనవంతుల పిల్లలైన పేద పిల్లలైనా ఒకటే అనే భావనతో సంక్షేమ వసతి గృహాల అధికారుల పనిచేయాలని, వార్డెన్లు తప్పనిసరిగా జాబ్ చార్ట్ పాటించాలని ,ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఉదయం నుండి రాత్రి వరకు హాస్టల్ లో ఉండాలని, కార్య స్థానాలలో నివసించాలని, తప్పనిసరిగా మెనూ పాటించాలని, సంబంధిత రీజినల్ కోఆర్డినేటర్లు జిల్లాలో విస్తృతంగా పర్యటించి కేజీబీవీ పాఠశాలలను, కళాశాలలను తనిఖీ చేయాలని, అన్ని హాస్టళ్లు, కేజీబీవీ లలో స్టాక్ రిజిస్టర్లు నిర్వహించాలని, ఇకపై హాస్టల్లల్లో ఫేస్ రికగ్నిషన్ పద్ధతిని అమలు చేయడం జరుగుతుందని, ఎవరైనా ఫేస్ రికగ్నిషన్ యాప్ లో అందుబాటులో లేకుంటే తప్పనిసరిగా వారి జీవితాన్ని నిలిపివేస్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు వారి పరిధిలోని అన్ని హాస్టళ్లను సందర్శించి పారిశుధ్యలోపం లేకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని హాస్టల్లో డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని ,ప్రతి కేజీబీవీ, రెసిడెన్షియల్ స్కూలు, హాస్టళ్లల్లో ఏఎన్ఎంలు తప్పనిసరిగా జాబ్ చార్ట్ నిర్వహించాలని, అత్యవసర మందులను సిద్ధంగా ఉంచుకోవాలని, డ్రైనేజీ సమస్య రాకుండా సోక్ పిట్లు నిర్మించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితులలో పర్యవేక్షణ లోపం ఉండ రాదని, ముందస్తు అనుమతి లేకుండా ఎవరు విధులకు గైర్హాజరు కావద్దని, జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు అయితే సంబంధిత హాస్టల్ వార్డెన్లు, ప్రిన్సిపల్ లు ,సంబంధిత రీజినల్ కోఆర్డినేటర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని ,అవసరమైతే ఉద్యోగం నుండి తొలగిస్తామని హెచ్చరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, శ్రీదేవి ,రమణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆయా సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, డీఈవో బిక్షపతి ,ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డి, తదితరులు మాట్లాడారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికై జూలై 23న విద్యాసంస్థల బంద్

**పాఠశాలలు, జూనియర్ కళాశాలలు బంద్**

**వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు**




**నల్గొండ టౌన్ జూలై 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యూ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్డిఎస్ తదితర వామపక్ష విద్యార్థి సంఘాలు జూలై 23న ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు జూనియర్ కళాశాల విద్యా సంస్థల బంద్ ను జయప్రదం చేయాలని నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు విద్యా సంస్థల యాజమాన్యాలు సహకరించాలని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో పిడిఎస్యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్డిఎస్, పివైఎల్, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థి సంఘాల నాయకులు ఇందూరు సాగర్, ఖమ్మంపాటి శంకర్, ముదిగొండ మురళీకృష్ణ, పోలే పవన్, మల్లం మహేష్ పాల్గొని మాటాడుతూ.. విద్యారంగ పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో పెనంలోంచి పోయినపడ్డ చందంగా మారిందని ఎద్దేవా చేశారు. అనేక త్యాగాలతో సాధించుకున్న రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉన్నత విద్య భారంగా మారిందని పేర్కొన్నారు. ఒకవైపు ప్రభుత్వ బడులలో సౌకర్యాల లేమి, మరోవైపు ప్రైవేటు విద్యాసంస్థల విచ్చలవిడి ఫీజుల దోపిడీతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవు తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల పాఠ్య పుస్తకాలను పూర్తి స్థాయిలో అందించాలని, బట్టలు, చెప్పులు, ప్లేట్లు, గ్లాసులు, నోట్ బుక్స్ వెంటనే అందించాలని, శిథిలా వస్థకు చేరిన బిల్డింగులను తొలగించి నూతన భవనాలను నిర్మించాలని, అన్ని రకాల సౌకర్యా లను కల్పించాలని, అధ్యాపక, ఉపాధ్యాయ, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, విద్యార్థు లకు నాణ్యమైన పౌష్టిక మైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, అనుమతి లేని ప్రైవేట్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల రూపాయల రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేయాలని పేర్కొన్నారు. విద్యాశాఖకు మంత్రిని కేటా యించాలని డిమాండ్ చేశారు. ఈ సమా వేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్నిమల్ల ఆంజనేయులు, సూర్య తేజ, పిడిఎస్యు నాయకులు ఎండి సోయల్, లోకేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, ప్రభాస్, మధు, నవ్య, ఏఐఎస్డిఎస్ నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

# పంటల దిగుబడుల్లో మార్పులు లేకుండానే పర్యావరణ హితం సాధ్యం

**-నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన**

**-జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు**

**బూర్గంపహాడ్, జూలై 18, ప్రభాతవార్త:**



నానో డీఏపీ, నానో యూరియా వాడకం ద్వారా ఎరువుల సమర్థత పెరుగుతుందని, సాధారణ యూరియా వినియోగాన్ని తగ్గించడంతో పంటల దిగుబడుల్లో మార్పు లేకుండానే పర్యావరణ హితం సాధ్యమవుతుందని జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బూర్గంపహాడ్ ప్రాథమి వ్యవసాయ పరపతి సంఘాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా అక్కడి రైతులతో నానో డీఏపీ, నానో యూనియా వాడకంపై అవగాహన కల్పించారు. వానాకాలం పంటల సాగు పద్ధతులు, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అనుసరించవలసిన సాంకేతికతలపై వివరించారు. ఆయిల్ ఫామ్, మునగ సాగు ద్వారా రైతులకు ఆదాయాన్ని, పోషకాహారాన్ని రెండింటినీ పెంచుకోవచ్చని సూచించారు. ఫార్మ పాండ్స్ ద్వారా నీటి సంరక్షణ, వర్షనీటి నిల్వ, కూలింగ్ ఎఫెక్ట్ తదితర ప్రయోజనాలు రైతులకు అవగాహనగా కల్పించారు. పర్యావరణానికి హాని లేకుండా సాగు చేయడం వంటి ప్రయోజనాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ శంకర్, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# దొంగలు హల్ చల్..!

**- బీరువా తాళాలు పలగొట్టి నగదు బంగారం అపాహరణ.!**



**వైరా జూలై 17 ప్రభాతవార్త:**



వైరా మండలం విప్పలమడక గ్రామంలో బుధవారం అర్ధరాత్రి దొంగలు దోపిడీకి పాల్పడ్డారు. గ్రామంలో ఓ ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడి సుమారు 3.5 లక్షల రూపాయల సొత్తు అపహరణకు గురైనట్లు సమాచారం. దొంగతనం విషయాన్ని తెలుసుకున్న వైరా పోలీసులు విప్పలమడక గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు అనుకొని ఉన్న యడ్లపల్లి మంగయ్య ఇంటికి చేరుకున్నారు. బుధవారం రాత్రి యడ్లపల్లి మంగయ్య అతని భార్య ఇంటి తలుపులకు గడియలు పెట్టి ఇంటి ముందు ఉన్న వరండాలో పడుకున్నారు. అర్ధరాత్రి తర్వాత గుర్తు తెలియని వారు ఇంటి వెనక ప్రహరీ గోడకు అనుకుని ఉన్న పెండదిబ్బ పైనుంచి ఆ ప్రహరీ గోడను దూకి ఇంట్లోకి ప్రవేశించారు. వెనక ఉన్న తలుపును తెరిచిన దొంగలు ఇంట్లోకి ప్రవేశించారు. బీరువాను తెరిచి బీరువా లాకర్ లోని సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలను, రూ. 65 వేల నగదను అపహరించారు. గురువారం ఉదయం 5 గంటలకు నిద్ర లేచిన మంగయ్య భార్య తన ఇంట్లో చోరీ జరిగిన విషయాన్ని గుర్తించారు. వెంటనే ఖమ్మంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో రైటర్ గా పనిచేస్తున్న తన కుమారుడు యడ్లపల్లి పుల్లారావుకు చోరీ జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులు వివరించారు. పుల్లారావు ద్వారా ఈ సమాచారాన్ని తెలుసుకున్న వైరా పోలీసులు చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. వైరా పోలీసులు చోరీ జరిగిన విషయాన్ని క్లూస్ టీమ్ కి సమాచారం అందించారు క్లూస్ టీం సభ్యులు విచారణ ప్రారంభించారు.

# ట్యాంకర్ లారీ ఢీకొని వ్యక్తి మృతి

**కారేపల్లి జూలై 17 ప్రభాతవార్త :**



ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారి మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అడవి మద్దులపల్లి కి చెందిన దుగ్గి సూర్యనారాయణ మృతి చెందారు దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి కామేపల్లి మండల పరిధిలోని అడవి మద్దులపల్లికి చెందిన దుగ్గి సూర్యనారాయణ (56) పని మీద ద్విచక్ర వాహనంపై కారేపల్లి మండలం గాంధీనగరంకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో ఇల్లెందు ఖమ్మం ప్రధాన రహదారిపై ఎదురుగా వస్తున్న ట్యాంకర్ లారీ సూర్యనారాయణ ప్రయాణిస్తున్న బైక్ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సూర్యనారాయణ తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ట్యాంకర్ లారీని పోలీస్ స్టేషన్ కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# ఇసుక నిల్వలు సీజ్..

**ములకలపల్లి, జూలై 17 ప్రభాతవార్త :**



అక్రమంగా నిలవజేసిన ఇసుక నిల్వలను రెవెన్యూ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. తాసిల్దార్ గన్య ఆదేశాల మేరకు మండల పరిధిలోని వికే రామవరం, ఒడ్డు రామవరం, సంజీవ్ పల్లి హెలీపాడ్ ప్రాంతాల్లో ఇసుక నిలవలని గుర్తించి వాటిని సీజ్ చేశారు. ఆ ఇసుక నిల్వలను లారీలు ద్వారా తాసిల్దార్ కార్యాలయానికి తరలించినట్లు గిర్ధవర్ భద్రు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మనోహరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ





ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తుడిని ఆదుకోవాలి

## -బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





దుమ్ముగూడెం మండలం నందులచెలక గ్రామంలో గల నిరుపేద కుటుంబానికి చెందిన సోడె పండు (25) అనే గిరిజన యువకుడు గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని, ఇతని తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణించడంతో తన మేనత్త సోడె బాలనాగమ్మ ఇంట్లో ఉంటున్నాడని, వైద్యఖర్చులు భారం అవుతున్నందున దాతలు స్పందించి సహాయం చేయాలని బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ సభ్యులు కోరారు. గురువారం అసోసియేషన్ సభ్యులు వ్యాధిగ్రస్తుడు పండుకు రూ.2వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. అసోసియేషన్ గౌరవ సభ్యుడు సోడె శ్రీనివాస్ మాట్లాడుతూ.. వైద్య ఖర్చుల భారం పెరుగుతున్న దృష్ట్యా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేయాల్సిన అవసరం ఉందని, కనుక దాతలు మానవత్వంతో స్పందించి తోచినంత సాయం చేయాలని పిలుపునిచ్చారు. పెద్ద మొత్తంలో సాయం చేయాలని ఉన్నప్పటికీ తమ వద్ద తగినంత ఫండ్ లేదని, సాయం చేయదలచిన దాతలు ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ పాయం కిరణ్ బాబు 6300575387కు చేయవచ్చునని తెలియజేశారు.

# రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :




రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి, ఈ నెల 23 తేదీన జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని, ఈ బందులో అత్యధికంగా విద్యార్థి లోకం పాల్గొనాలని, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ కోరారు. ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు దేవేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీంద్ర మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర కాలం గడుస్తున్న ఇంతవరకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను విడుదల చేయలేదని, దీని కారణంగా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, యజమాన్యాలు విద్యార్థులను తీవ్రస్థాయిలో గురి చేస్తున్నారని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బకాయిలను (బిల్లులను) విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాల కు స్వంత భవనాలు లేక అద్దె భవనాల్లో పాఠశాల నడిపించడం వలన విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల పాఠశాల కు స్వంత భవనాలు వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. దూర ప్రాంతల నుంచి వచ్చే విద్యార్థులకు ఉచిత బస్ పాసులు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యా రంగంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జులై 23 న జరిగే ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల బంధు ను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సుప్రియ, తేజ, లాహరి, స్పందన, కీర్తి, కావ్య, మధు, సందీప్, సావూల్, ప్రవీణ్, సాయి వర్మ, అక్షిత్, చరణ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల పనివేళలు సవరించండి

## -టీఎస్ యుటిఎఫ్ మైనారిటీ గురుకులం వింగ్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగా స్థానిక మైనార్టీ గురుకులం పాఠశాలలో ప్రిన్సిపల్ రాజా సమ్మయ్య అధ్యక్షతన భద్రాచలం మండల శాఖ ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ మైనారిటీ గురుకులం వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ గారి సమక్షంలో సభ్యతం జనరల్ ఫండ్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మైనార్టీ గురుకులం వింగ్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గురుకులాలలో అసంబద్ధంగా ఉన్న పాఠశాలల పని వేళలు మార్చాలని, ప్రతి గురుకులంలో కేర్ టేకర్లను నియమించాలని, 0 1 0 పద్దు క్రింద గురుకుల ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలని, సమస్యల పరిష్కారంలో ప్రభుత్వము యొక్క సాచివేత ధోరణి సరైనది కాదు అని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయ సమస్యల పోరాట కమిటీ (యూఎస్పిసి) ఆధ్వర్యంలో నిర్వహించే మూడు దశల పోరాట కార్యక్రమం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాల టీఎస్ యుటిఎఫ్ మైనారిటీ వింగ్ ప్రధాన కార్యదర్శి దామోదర్, రాష్ట్ర కార్యదర్శి క్రాంతి, జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్, మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, గురుకుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బురుగుపాడు గ్రామంలో వైద్య శిబిరం

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న బురుగుపాడు గ్రామంలో వైద్యాధికారిణి డా.దివ్య నాయన ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పాఠశాలలోని పిల్లలకు సికిల్ సెల్ అనిమియా పరీక్షలు చేశారు. ఈ హెల్త్ క్యాంప్ యందు సాధారణ వ్యాధులకు మందులు పంపిణీ చేశారు. అనంతరం గృహ సందర్శనలు చేసి డ్రైడే కార్యక్రమాలు చేపట్టారు. అలాగే వర్షాకాలం కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీళ్లు నిల్వలేకుండా చూసుకోవాలని, దోమ తెరలను వినియోగించుకోవాలని, ఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని, నిల్వ ఉన్న నీళ్లలో టేమోపాస్ ద్రావణాన్ని చల్లాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో బాబురావు, హెచ్ఈఓ తిరుపతమ్మ, యమ్.పి.హెచ్.యస్ ముత్తమ్మ, ఏఎన్‌యమ్ ఆశా కార్యకర్తలు రాజీ రాంబాయి, సీత, ముత్యాలక్క తదితరులు పాల్గొన్నారు.




# తాలిపేరు ప్రాజెక్టు ఆదునీకరణపై ప్రభుత్వ వివక్షత

## -సీపీయం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

చర్ల, ప్రభాతవార్త :




తాలి పేరు ప్రాజెక్టు ఆధునీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం ఏజెన్సీ ప్రాంత రైతాంగానికి శాపంగా మారుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. తాలిపేరు ప్రాజెక్టు ఆధునికరణ పనులు దశాబ్ద కాలం దాటినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని విమర్శించారు. 0.74 టీఎంసీల సామర్థంతో కేవలం 54 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన తాలుపేరు ప్రాజెక్టు 0. 54 టీఎంసీల వినియోగంతోటే చర్ల దుమ్ముగూడెం మండలాలలో 24 వేల 700 ఎకరాలకు సాగునీరు అందుతుందని ఈ ప్రాజెక్టును ఆధునికరిస్తే రెండు పంటలకు సాగునీరు అందించి ఆయకట్టును స్థిరీకరించవచ్చని పేర్కొన్నారు. తాలిపేరు ప్రాజెక్టు ఆధునికరణ పనులు ప్రారంభించి దశాబ్ద కాలం దాటిపోయిందని, అదనపు గేట్లు నిర్మాణం మధ్యంతరంగా ఆగిపోయిందని ఈ సమస్యపై అనేకసార్లు సిపిఎం మంత్రులకు ,అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ వారి స్పందన కరువైందని విమర్శించారు. ప్రాజెక్టు కనీసం నిర్వహణ కూడా ప్రభుత్వం చేయలేకపోతుందని ప్రాజెక్టు నిర్వహణకు అవసరమైన సిబ్బంది కూడా తగినంత మంది లేరనితెలిపారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో రైతాంగానికి ఉన్న ఏకైక ప్రాజెక్టు ఇదేనని ఇటువంటి ప్రాజెక్టుపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతోందనివిమర్శించారు. పదేళ్ల క్రితం ప్రారంభించిన ఆధునికరణ పనుల్లో ఈ పని కూడా ఉందని ఇప్పటివరకు తట్ట మట్టి కూడా పూడిక తీయలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు విమర్శించారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం తాలి పేరు ప్రాజెక్టు మీద వివక్షత చూపుతుంటే మరొకవైపు సీతమ్మ సాగర్ బ్యాక్ వాటర్ రివర్స్ పంపింగ్ ద్వారా సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే ప్రకటించటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. సీతమ్మ సాగర్ రిజర్వాయర్ వల్ల చర్ల మండల కేంద్రానికి అంతర్గత వరద ముంపు పొంచి ఉందనే విషయాన్ని ప్రభుత్వ అధికారులు ఎమ్మెల్యే దాసి పెడుతున్నారని సిపిఎం విమర్శించింది. గోదావరి చర్ల మండలం ప్రారంభమైన రాళ్ల గూడెం నుంచి సుబ్బంపేట వరకు కరకట్ట నిర్మాణం పూర్తయితే తాలిపేరు నది గోదావరి నదిలో కలిసే తేగడా కొత్తపల్లి నుంచి తాలి పేరు ప్రాజెక్టు వరకు రెండు వైపులా కరకట్ట నిర్మాణం జరిగితే అంతర్గత వరద ముంపుతో చర్ల అతలాకుతలం కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని సిపిఎం ఆందోళన వ్యక్తం చేసింది. సిపిఎం మండల కార్యాలయం బిఎస్ రామయ్య భవన్ లో మండల కమిటీ సమావేశం నిర్వహించి ఈ సమస్యలన్నీటి పైన లోతుగా చర్చించడం జరిగిందని గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి ప్రజల అభిప్రాయాలు సేకరించటం ప్రభుత్వ అధికారుల దగ్గర సమగ్రమైనటువంటి సమాచార సేకరణ చేయడం ద్వారా కొద్ది రోజుల్లో వ్యవధిలోని ఈ సమస్యలపై ఒక స్పష్టమైన కార్యచరణ సిపిఎం ప్రకటిస్తుందని తద్వారా చర్ల మండలం యొక్క ప్రజా సమస్యల పైన తాలు పేరు ప్రాజెక్టు ఆధారంగా సాగుతున్నటువంటి భూముల రైతుల హక్కుల రక్షణ కోసం సిపిఎం పార్టీ కృషి చేస్తుందని జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. సమావేశానికి పార్టీ మండల కమిటీ సభ్యులు కారం నరేష్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్ మండల కార్యదర్శి మచ్చా రామారావు మండల కమిటీ సభ్యులు పొడుపు గంటి సమ్మక్క బందెల చంటి. నవీన్ పామరు బాలాజీ ,దొడ్డి హరినాగ వర్మ, వరలక్ష్మి, షారోని ,శ్యామల చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా జిఎంను కలిసిన రజాక్

రుద్రంపూర్ జూలై 17 ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా లో గత రెండు సంవత్సరాల నుండి 2023 24, 2024 25, స్పోర్ట్స్ కు సంబంధించిన అట వస్తువులు, స్పోర్ట్స్ మెన్ ధరించే దుస్తులు ఇవ్వకపోవడంతో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ను ఐఎన్టియుసి నాయకులతో కలిసి మెమొరాండం వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ మెమోరాండం ఇచ్చారు. రెండు సంవత్సరాల నుండి స్పోర్ట్స్ కు సంబంధించిన వాలీబాల్, హాకీ, ఫుట్బాల్, తదితర అట వస్తువులు, అలాగే స్పోర్ట్స్ మెన్స్ ధరించే దుస్తులు ఇవ్వకపోవడంతో స్పోర్ట్స్ మెన్స్ చాలా ఇబ్బందులు పడుతున్నారు, గతంలో కూడా ఐఎన్టీయూసీ యూనియన్ ద్వారా రిప్రజెంటేషన్ చేయడం జరిగింది, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం శాలెం రాజు ను నాయకులతో కలిసి మెమొరండం ఇవ్వడం జరిగింది. రజాక్ మాట్లాడుతూ.. స్పోర్ట్స్ మెన్లకి సరైన టైంలో ఆట వస్తువులు దుస్తులు ఇచ్చినచొ వారు మరింత నైపుణ్యతను కనబరిచి సింగరేణి సంస్థకు మంచి పేరు తేవడంలో ముందుంటా రని ఈ సందర్భంగా తెలియజేశారు, దీనికి జిఎం సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు

రుద్రంపూర్, జూలై 17 ప్రభాతవార్త:





సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జెవిఆర్ ఓ.సి , జెవిఆర్ సిహెచ్పిని సందర్శించిన డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు సందర్శించారు. ముందుగా వారిని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు కొత్తగూడెం ఏరియా తరపున పూల మొక్క శాలువాతో ఘనంగా స్వాగతించారు. స్వాగతం పలికారు. అనంతరం జనరల్ మేనేజర్ క్యాంప్ కార్యాలయంలో జెవిఆర్ఓసి అలాగే కిష్టారం ఓసీ ఉపరితల గనుల యొక్క మ్యాపుల ద్వారా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ మరియు సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఉపరితల గనుల యొక్క వివరాలను వివరించారు. ఈ సందర్భంగా జిఎం నూతనంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టు వికె ఓ.సి ఉపరితల మైన్ వివరాలను, వాటి యొక్క రికార్డులను వివరించారు.అనంతరం వారు జెవిఆర్ ఓ.సి, సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించి అక్కడ జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.ఎం ఎం.షాలేం రాజుని అడిగి తెలుసుకున్నారు. బొగ్గు యొక్క నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలతో బొగ్గు నాణ్యత సామర్థం ఉత్పతి ఐయే లాగా చూడాలని అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలతో బొగ్గు ఉత్పత్తి తీయాలని సూచించారు. అనంతరం జేవిఆర్ ఓసి వ్యూ పాయింట్ వద్ద ప్లాంటేషన్ చేశారు. అనంతరం జెవిఆర్ సి.హెచ్.పి లోడింగ్ పాయింట్ ను సందర్శించి సి.హెచ్. పి నందు రైలు మార్గం ద్వారా జరుగుతున్న బొగ్గు రవాణా గురించి, సైలో బంకర్ నుండి దుమ్ము ధూళి వెలువడకుండా తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించారు బొగ్గు రవాణాను చేయాలని, బొగ్గు యొక్క గ్రేడ్ లను పరిశీలించి నాణ్యమైన బొగ్గును సరఫరాచేయాలనీ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో జిఎంతో పాటు ఎస్ ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జేవిఆర్ ఓసి ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ఎంవి. నరసింహారావు, జెవిఆర్ సి.హెచ్.పి డీజీఎం (ఈ ఎం) కె. సోమశేఖర్, డీజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డీజీఎం (ఐఈడి) ఎన్. యోహాన్ మరియు కొత్తగూడెం ఏరియా ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.




## వాటర్ కూలర్ వితరణ

కొత్తగూడెం లీగల్, జూలై 17 ప్రభాతవార్త:



కొత్తగూడెం బార్ అసోసియేషన్‌కు సీనియర్ న్యాయవాది కె లక్ష్మారెడ్డి గురువారం వాటర్ కూలర్ ను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. వాతావరణ పరిస్థితుల్లో ఈ కూలర్ సేవలు సభ్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జే. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు ఉపకార్యదర్శి కాసాని రమేష్, కార్యవర్గ సభ్యులు ఉప్పు అరుణ్, కే చిన్ని కృష్ణ, మాలోత్ ప్రసాద్, అడపాల పార్వతి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## సింగరేణి పీఆర్ఓకు జర్నలిజంలో డాక్టరేట్ ప్రదానం...

- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా స్వీకరణ

- అభినందనలు తెలిపిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

కొత్తగూడెం, జూలై 17 ప్రభాతవార్త:





సింగరేణి హైదరాబాద్ కార్యాలయంలో ప్రజా సంబంధాల అధికారి(పీఆర్ఓ)గా పనిచేస్తున్న శ్రీరాముల శ్రీకాంత్ తాను సమర్పించిన పరిశోధన అధ్యయనానికి తెలంగాణ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారు. బుధవారం నిజామాబాద్‌లోని తెలంగాణ యూనివర్సిటీలో జరిగిన రెండో స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ నుండి డాక్టరేట్ సర్టిఫికెట్‌ను శ్రీరాముల శ్రీకాంత్ స్వీకరించారు. ఖిసాంఘిక, రాజకీయ ఉద్యమాల్లో సామాజిక మాధ్యమాల పాత్ర, తెలంగాణ ఉద్యమంపై కేసు స్టడీఖి అనే అంశంపై తాను సమర్పించిన పరిశోధనాత్మక అధ్యయనానికి ఆయనకు ఈ డాక్టరేట్‌ను బహూకరించారు. ఉవ్వెత్తున సాగిన తెలంగాణ ఉద్యమంలో యువత అగ్రభాగంలో నిలిచారు... దీనికి ఉద్యమ ఆకాంక్షను విస్తృతంగా జనబహుళ్యంలోకి తీసుకెళ్లడంలో, సామాన్యుల భావ వ్యక్తీకరణకు సోషల్ మీడియా దోహదపడింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ విధంగా సోషల్ మీడియా కీలక భూమిక పోషించింది అని వివరిస్తూ శ్రీకాంత్ తన పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఇప్పటి వరకు సింగరేణి ఉద్యోగుల్లో పీహెచ్‌డీ సాధించిన వారు అతి కొద్ది మంది మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత చదువుల పట్ల జిజ్ఞాసతో శ్రీకాంత్ పీహెచ్‌డీ సాధించటంపై ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ తన అభినందనలు తెలిపారు. వృత్తి బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత విద్యార్హతలు సాధించాలనుకునే వారికి ప్రేరణను ఇస్తుందన్నారు. తన పరిశోధన అనుభవంతో సింగరేణి ప్రజా సంబంధాల విభాగానికి కూడా మంచి పేరు తీసుకువస్తారని ఆకాంక్షించారు. అలాగే ఈడీ(కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని, జీఎం(మార్కెటింగ్) టి.శ్రీనివాస్, సింగరేణి భవన్ అధికారులు తమ అభినందనలు తెలిపారు.

## ప్రతీ ఒక్కరు పోక్సో చట్టంపైన అవగాహన కల్గి ఉండాలి

కొత్తగూడెం క్రైమ్, జూలై 17 ప్రభాతవార్త:





కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకి కొత్తగూడెంలో ఉన్నటువంటి నేతాజీ రామవరం హై స్కూల్‌లో పోక్సో చట్టం పై, మహిళలపై, పిల్లలపై జరిగే నేరాలపై , డ్రగ్స్ వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించి వాటిని నివారించడంలో షీ టీమ్, తిబీగిగీ పోలీస్, భరోసా, చైల్డ్ హెల్ప్ పాత్రని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమలో షీ టీం, ఏహెచ్‌టీయూ ఎస్ఐ రమాదేవి మాట్లాడుతూ... మహిళల రక్షణ కొరకు షీ టీం బృందం పనిచేస్తుందని ఎలాంటి సమయాల్లో అయినా మహిళలపై, పిల్లలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరైనా మహిళలపై ర్యాగింగ్, ఈవీఈ టీసీంగ్, ఫాలోవింగ్, కామెంటింగ్, వ్రాంగ్ కాల్స్, వ్రాంగ్ మెసేజ్స్, మిస్‌బిహేవేర్ చేసినా, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, వంటి సామజిక మధ్యమాలలో గాని ఇంకేవిదంగా ఇబ్బంది పెట్టినా అలా చేసిన ప్రతి ఒక్కరిపై చట్టప్రకారం చర్యలు తీసుకొని మహిళకు, పిల్లలకి న్యాయం జరిగెలా చూస్తూ మరియు మహిళలని, పిల్లలని ఎవరైనా ఏ విదంగాఅయినా ఇబ్బంది పెట్టినా షీ టీమ్ ని నిర్భయంగా సంప్రదించాలని కోరారు, బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడును అని తెలిపారు,18 సంవత్సరాలు నిండని పిల్లలపై ఏదైనా ఆగాత్యానికి పాల్పడితే పోక్సో చట్టం ద్వారా కఠినమైన చర్యలు తీస్కుంటామని తెలిపారు మహిళలు, పిల్లలు కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయగలరు కొత్తగూడెం షీ టీమ్ ఫోన్ నెం: 8712682131కి, చైల్డ్ లేబర్స్, చైల్డ్ బెగ్గర్స్, మిస్సింగ్ చిల్డ్రన్, స్కూల్ డ్రాప్ ఔట్స్,1098 కి కాల్ చేయగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, షీ టీమ్ ,హెడ్ కానిస్టేబుల్ నాగయ్య,కానిస్టేబుల్ రాంబాబు హోంగార్డ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రతి పాము విషపూరితము కాదు

**- విద్యార్థులకు పాములపై అవగాహన**

**లక్ష్మీదేవిపల్లి జూలై 17 ప్రభాతవార్త:**



ప్రపంచ పాముల దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు గురువారం కొత్తగూడెం లోని రామచంద్ర ఎయిడెడ్ మెయిన్ పాఠశాలలో మరియు భద్రాచలంలోని మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో, ప్రాణదార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్,, ట్రస్ట్ సభ్యుడు తుమ్మ శ్రీకాంత్ పలు రకాల పాములు ప్రదర్శించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు అడిగిన అనేక సందేహాలను నివృత్తి చేశారు, పాము పగ కల్పితం అని, సర్పాలు వాటి నివాసాలను సైతం గుర్తుంచుకోలేవని రంగులు చూడలేని సర్పం మనిషిని గుర్తుంచుకునే అవకాశం లేదని పాములు పగబట్టడం సినిమాలకే పరిమితం అని పాము పగ నిజం అయితే లెక్కలేనన్ని పాములు పట్టి అడవిలో వదిలినప్పుడు నా వెనక రాకుండా పారిపోతాయి కదా అని వివరించారు సర్పాలు మనకన్నా ఎక్కువగా భయపడతాయని రహస్యంగా బ్రతుకుతాయని ఆహారం వాతావరణం లో మార్పులు వర్షాలు వంటి కారణాలతో మాత్రమే బయటికి వస్తాయని విద్యార్థులకు ఉపాధ్యాయులకు వివరించారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ వేణికిరణ్ బి.రాజసంమయ్య ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడల్లో మంచి తర్ఫీదు ఇచ్చి అంతర్జాతీయ స్థాయికి సిద్ధం చేయాలి

**- ఐటీడీఏ పీవో రాహుల్**

**పాల్వంచ, జూలై 17 ప్రభాతవార్త:**



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు చదువుతో పాటు అన్ని మోలిక వసతులు కల్పించి, వివిధ క్రీడలలో కూడా ప్రత్యేక తర్ఫీదు ఇచ్చి వారిని అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు పాల్వంచలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో కొత్తగా ఏర్పాటు చేసిన టేబుల్ టెన్నిస్ ను క్రీడలను శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న ప్రతిభా నైపుణ్యాలను వెలికితీయడానికి అన్ని ఆశ్రమ పాఠశాలల్లో కొత్తగా వ్యాసరచన, ఉపన్యాసం పోటీలతోపాటు కుట్లు ,అల్లికలు, కరాటే తదితర అంశాలలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారిలో నైపుణ్యాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గతంలో విద్యార్థులు మంచి మార్కులు సాధించడమే కష్టంగా ఉండేదని ప్రస్తుతం విద్యతో పాటు శారీరకంగా, మానసికంగా, దృఢత్వంతో పాటు నైపుణ్యాన్ని పెంపొందించేందుకు గాను ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు



ఆశ్రమ పాఠశాలలో హాకీ, హ్యాండ్ బాల్, బాల్ బ్యాట్మెంటన్ , రెజ్లింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఏడాది ఐదు ఆశ్రమ పాఠశాలలో టేబుల్ టెన్నిస్ కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని అనుకున్నది లక్ష్యం సాధించేవరకు శ్రమించాలని అన్నారు. పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం లేకుండా ఎప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అలాగే వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించి తాజా కూర గాయలతో విద్యార్థులకు సమయానుకూలంగా భోజనం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటిడిఓ చంద్రమోహన్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటనారాయణ, హెచ్ఎం భద్రం, వార్డెన్ పవన్, మరియు టిడిఐ గోపాల్ రావు, పిఈటి ,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభసాటి..

**- ఏవో బాలాజీ**

**కొణిజర్ల జూలై 17 ప్రభాతవార్త:**



సాగు నీటి ఆదరువు ఉన్న భూముల రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగు ద్వారా లాభసాటి చేకూరుతుందని కొణిజర్ల మండల వ్యవసాయ అధికారి దొడ్డిగార్ల బాలాజీ సూచించారు. మండల పరిధిలో గల పల్లిపాడులో రైతు నంజాల నవీన్ నూతనంగా పామాయిల్ సాగు చేస్తున్న విధానాన్ని స్థానిక వ్యవసాయ అధికారి బాలాజీ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి ఆదరువు ఉన్న భూముల రైతులు పామాయిల్ సాగు వేసుకోవాలని, తద్వారా రైతుకు పెట్టు బడి తగ్గటమే కాకుండా ఎరువులు,పురుగు మందుల వాడకం కూడా తగ్గుతుందని, లాభసాటి చేకూరడమే కాక పర్యావరణం సమతుల్యమోతుందని, ప్రస్తుత పరిస్తితులలో కూలీల కొరత ఉండగా, దీనిని అధిక మించాలంటే ఆయిల్ ఫామ్ పంట వేసుకోవాలని, ఈ సాగు చేసుకొనే రైతులు నీటి అవకాశం తప్పనిసరిగా చూసుకోవాలని, ఎండాకాలంలో కూడా నీటి తడులు వుండే



పొలం లో మాత్రమే ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవాలి, మొక్కల ఎంపిక వయసు తప్పనిసరిగా 12 నెలల మొక్కలు మాత్రమే ఎన్నుకోవాలి, మొక్కకి 13 ఆకుల వున్నవి ఎన్నుకుంటే మంచిది, మొక్కలు నాటేటప్పుడు తీసే గుంటలు 2 అడుగులు లోతు, వెడల్పు ఉండేలా చూసుకోవాలని,మొక్క వేసే టప్పుడు ప్రతి మొక్క గుంటలో 100 గ్రాముల దీతిశి వేసుకొని మొక్క నాటుకోవాలి,మొక్కలు ఏరోజు అయితే వేస్తారో అదే రోజు నుండి నీరు పెట్టాలి, ఒక ఎకరాకు 57 మొక్కలు సరి పోతాయి, 3 సంవత్సరాల వరకు అంతర పంటలు వేసుకోవచ్చు, 90 డ్రిప్ ఇరిగేషన్ ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది,అంతర పంట వేసుకోవటానికి కూలీల కు, ఎరువులకీ ఒక సంవత్సరం కి 4200 రూపాయలు ఆలా 4 సంవత్సరాల వరకు ప్రభుత్వం సబ్సిడీ డబ్బులు నేరుగా రైతు అకౌంట్ లోకి జమ చేయడం జరుగుతుందని, వ్యవసాయ శాఖ మంత్రి గారు తుమ్మల నాగేశ్వరావు ఆయిల్ ఫామ్ నీ పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నారు, కావున ఇట్టి పంట వలన రైతులకు చాలా మేలు కలుగుతుందని, ప్రభుత్వం ద్వారా ఆయిల్ ఫామ్ వేసుకొనే రైతులకు కావలసిన సబ్సిడీలు ఇచ్చే విదంగా ప్రభుత్వం ప్రోత్సహి స్తుంది, కావున నీరు వున్న ప్రతీ రైతు ఆయిల్ ఫామ్ సాగు వేసుకొని నీచింత్తగా ఉండవచ్చు, మండల పరిధిలో అంజనాపురం వద్ద తుది దశలో ఉన్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ వచ్చే 3 నెలలలో పూర్తయి, రైతులకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో హర్ష వర్ధన్, గోద్రెజ్ కంపిణీ ఫీల్డ్ ఆఫీసర్ విస్వవర్ధన్,వైరా మాజీ మున్సిపల్ కౌన్సులర్ ధనియాకుల వేణు, రైతులు పాల్గున్నారు.




# మా ఆదివాసి గ్రామాన్ని పట్టించుకోండి

**- మాజీ ఎంపీపీ**

**- స్పందించిన ఐటీడీఏ పిఓ**

**ఆళ్లపల్లి 17జూలై ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ఆదివాసి గిరిజన గ్రామమైన రాయిగూడెం గ్రామంలో ఆ గ్రామ ప్రజలకు ఊర వాగు వర్రే అంగన్వాడి కేంద్రం గ్రామానికి తాగునీరు విద్యుత్ రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి భద్రాచలం ఐ టి డిఏపిఓను గురువారం కలిసి ఆ సమస్యలపై వినిత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు సమస్యలపై మాట్లాడుతూ రాయిగూడెం గ్రామంలో ఆదివాసి గిరిజనులు నివసిస్తున్నారని గ్రామంలో కొండ కోనల మధ్య చెట్టు పుట్ట ప్రకృతిమైన అడవిని నమ్ముకొని వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారని అలాంటి ఆదివాసులకు వర్షాకాలం వచ్చిందంటే చాలు సమస్యలలో చిక్కుకుంటున్నారని ఎటు వెళ్లాలన్న రహదారులు మూసుకొని ఉన్నాయని దీనికి తోడు తాగడానికి నీరు లేక ఆ గ్రామంలో విద్యుత్ సౌకర్యం సరిగా లేక ఊర వాగు వర్రెపై వంతెన నిర్మాణం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని రోగాల బారిన పడితే కనీసం వైద్యశాలలకు వెళ్లాలన్న వాగులు వర్రెలు దాటే పరిస్తితులు లేవని దయచేసి ఆ గ్రామాన్ని పట్టించుకోవాలని తెలియజేయడంతో తక్షణమే ఐటీడీఏ పీవో స్పందించి సమస్యలకు సంబంధించిన అధికారులతో మాట్లాడి 15 రోజులలో ఆ గ్రామానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ఏటిడిఓ డిఈ ఇంజనీరింగ్ శాఖలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని వారన్నారు.

# ఇందిరా మహిళ శక్తి సంబరాల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ టౌన్ జూలై 17 ప్రభాతవార్త:**

ఇల్లందు పట్టణంలో గురువారం జరిగిన ఇందిరా మహిళాశక్తి సంబురాల్లో భాగంగా జరిగిన బహిరంగసభలో రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూర్య (సీతక్క)లతో పాటు రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు లబ్దిదారులకు రేషన్ కార్డులు పంపిణి, ఇళ్ళ పట్టాల పంపిణి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బహిరంగసభలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, అడిషనల్ కలెక్టర్ విద్య చందాన, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, దీదిదితీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, అధికారులు, సొసైటీ చైర్మన్లు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

మంత్రి సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో గురువారం మంత్రి సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదనపు సి ఈ ఓ సేర్ప్ పి. కాత్యా యిని దేవి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు.

మహిళా సంఘాలకు వడ్డీ రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే... మంత్రి సీతక్క..



మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ కళలను నెరవేర్చడానికి పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని, మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని అన్నారు. రాష్ట్రంలోని మహిళా సంఘాలకు లక్షల కోట్లు కేటాయించడంతో పాటు వడ్డీ రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని, మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి పలు సంక్షేమ ఫలాలను అమలు చేయడంతో పాటు పలు రంగాలలో రాణించడానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కన్నా ప్రైవేట్ రంగంలో పలు వ్యాపారంలో మహిళలు రాణించడానికి అవకాశం ఉందని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ములుగు నియోజకవర్గంలో 9 మండల సమాఖ్యలు, 330 గ్రామ సమాఖ్యలు, 6 వేల 904 స్వయం సహాయక సంఘాలు, 69,736 స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొంటున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కృషి చేయడానికి బ్యాంకు లింకేజీల ద్వారా 2024 25 ఆర్థిక సంవత్సరంలో 249.07 కోట్ల రూపాయల రుణాలను అందించడం జరిగిందని, 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను 618 స్వయం సహాయక సంఘాలకు 54.79 కోట్ల రుణాలను అందించడం జరిగిందని వివరించారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన 5109 స్వయం సహాయక సంఘాల లోని సభ్యులకు మహిళా 884.53 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని, 5212స్వయం సహాయక సంఘాల లోని 52615 మంది సభ్యులకు 10 కోట్ల 74 లక్షల వడ్డీ లేని రుణాలను మహిళా శక్తి సంబరంలో అందించడం జరిగిందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వలంబం కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను అందజేయడంతో పాటు లోన్ బీమా పథకం, ప్రమాద బీమా పథకం ఏర్పాట్లు, కొత్త సంఘాల ప్రారంభం, స్త్రీ నిధి రుణాలు అందజేయడం, మైక్రో ఎంటర్ప్రైజెస్, పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్, సంచార చేపల విక్రయ కేంద్రం, వ్యవసాయ అనుబంధ జీవనోపాధి కల్పన కోసం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో ఏర్పాటు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు తదితర కార్య క్రమాలను మహిళా సంఘాల చే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 75 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నామని అన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. 60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా వని చేయాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఎదగడానికి దోర పడుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు

### - ఓపెన్ సోర్స్ జీఐఎస్ కోహార్ట్ అవార్డు రెండు అవార్డులు అందుకున్న భద్రాద్రి కలెక్టర్

కొత్తగూడెం జూలై 17 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగానికి ప్రతినిధిగా, జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి.పాటిల్, శుక్రవారం ఐఐటీ బాంబేలో నిర్వహించిన ఓపెన్ సోర్స్ జీఐఎస్ నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు మరియు ఓపెన్ సోర్స్ జీఐఎస్ కోహార్ట్ అవార్డులను అందుకున్నారు. ఈ అవార్డులను ఇస్రో మాజీ చైర్మన్ ఏ.ఎస్. కిరణ్ కుమార్ ప్రదానం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రామీణ సమస్యల పరిష్కారం కోసం చొరవ తీసుకుని, జియోస్పేషియల్ టెక్నాలజీ నిపుణులతో కలిసి భారతదేశంలో నిర్వహించిన మొట్టమొదటి ఓపెన్ సోర్స్ జీఐఎస్ సదస్సు నిర్వహణకు గాను, అలాగే జిల్లాలోని వివిధ సమస్యలకు సంబంధించి ఓపెన్ సోర్స్ జియోస్పేషియల్ టెక్నాలజీ ద్వారా జిల్లా విద్యార్థులు, అధికారులు భాగస్వాములుగా పాల్గొని, మన జిల్లా సమస్యలను లోకల్ స్థాయిలో పరిష్కరించే విధంగా కృషి చేసినందుకు ఈ రెండు అవార్డులు లభించాయి. జిల్లా స్థాయిలో జీఐఎస్ ఆధారిత వ్యవస్థలను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి, గ్రామీణ సమస్యల పరిష్కారంలో జియోస్పేషియల్ టెక్నాలజీ వినియోగంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పినందుకు ఈ గుర్తింపు లభించింది. గోదావరి వరదల సమయంలో ఫ్లడ్ ప్రిడిక్షన్, గ్రామీణ స్థాయిలో జీఐఎస్ స్కిల్లింగ్, విభిన్న శాఖల డేటాను భౌగోళిక సమాచారంతో అనుసంధానం చేసి నిర్ణయాలు తీసుకునే విధానాలను జిల్లా యంత్రాంగం ముందుండి అమలు చేసింది. భారతదేశంలో మొట్టమొదటి "ఓపెన్ సోర్స్ జీఐఎస్ కోహార్ట్" ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసి, ఐఐటీ బాంబే ఫోస్సీ జీఐఎస్ సహకారంతో క్యూజీఐఎస్ వినియోగాన్ని గ్రామీణ సమస్యల పరిష్కారానికి ప్రాక్టికల్‌గా నేర్పడంలో జిల్లా నేతృత్వం వహించింది. గోదావరి వరదల ముందు ముంపు గ్రామాల గుర్తింపు, పీహెచ్‌సీ పరిధిలో విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణ, పత్తి రైతులను మునగ సాగు వైపు మారుస్తూ రైతులను స్వయం సమృద్ధి వైపు నడిపించే ప్రయత్నాలు జిల్లాలో కొనసాగుతున్నాయి. అవార్డు అందుకున్న సందర్భంలో కలెక్టర్ మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భౌగోళికంగా తెలంగాణలో అతిపెద్ద జిల్లా, 37% గిరిజన జనాభాతో విస్తరించిన జిల్లా. గిరిజనుల విలువైన సంస్కృతి కలిసికట్టుగా అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లే మార్గాన్ని చూపిస్తోంది. జీఐఎస్ సాయంతో పత్తి, మొక్కజొన్న పొలాలను మ్యాప్ చేసి, రైతులను మునగ సాగు వైపు మళ్లించే ప్రయత్నం మొదలుపెట్టాము. ఇది రైతులను ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మార్చడానికి దోహదపడుతోంది. అలాగే, మేకల పెంపకం, మేకపాల ఉత్పత్తి పెంపుదలపై జీఐఎస్ ఆధారంగా పరిశీలనలు జరుగుతున్నాయి. ఈ వేదిక ద్వారా ఐఐటీ బాంబే సాంకేతిక పరిజ్ఞానాన్ని జిల్లాకు తీసుకువచ్చి, రైతులు, విద్యార్థులు, అధికారులు అందరికీ ఉపయోగపడేలాచేస్తున్నాము. విద్యార్థులు ఐఐటీ బాంబే సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం, పట్టణాభివృద్ధి, కమ్యూనికేషన్ విస్తరణలో దృష్టి పెట్టి ఉత్పాదకతను పెంచి జిల్లాకు ఆర్థిక వృద్ధిని తీసుకురాగలరని నమ్మకం ఉంది. ఈ సందర్భంలో ఐఐటీ బాంబే నిపుణులు, శాస్త్రవేత్తలు, వివిధ సంస్థలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఆహ్వానిస్తున్నాను. అన్ని విభాగాలను అనుసంధానించి అభివృద్ధి దిశగా కలిసి పనిచేయాలని కోరుకుంటున్నాను.




### - జిల్లాకు గర్వకారణం

ఈ రెండు అవార్డులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులందరికీ గర్వకారణమని, జీఐఎస్ ఆధారిత కార్యక్రమంలో కృషి చేసిన హెచ్‌పీహెచ్‌ఎఫ్‌బృందానికి, అస్పిరెషనల్ బ్లాక్ ఫెల్లో నవనీతకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అభినందనలు తెలిపారు. జిల్లా అభివృద్ధి దిశగా జీఐఎస్ ఆధారిత వ్యవస్థలను మరింత సమర్థవంతంగా విస్తరించేందుకు, ప్రజల అవసరాలకు అనుగుణంగా వాటిని అందుబాటులోకి తీసుకురావడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంటుంది"అని పేర్కొన్నారు. ఫోస్సీ (జీఐఎస్), ఐఐటీ బాంబే, విద్యాశాఖ, భారత ప్రభుత్వం (ఎన్ఎంఈఐసీటీ) ఆధ్వర్యంలో నిర్వహించిన "నేషనల్ జియోస్పేషియల్ అవార్డ్స్ 2025 (ఎడిషన్ 02)లో ఈ రెండు అవార్డులు లభించాయి. ఇవి నేషనల్ జియోస్పేషియల్ పాలసీ 2022 మరియు ఇండియన్ స్పేస్ పాలసీ 2023కు అనుగుణంగా జియోస్పేషియల్ వినియోగాన్ని ప్రోత్సహించడానికి గుర్తింపుగా నిలుస్తాయి.




## విలువైన బాల్యాన్ని ఉజ్వల భవిష్యత్తుకై మార్గం చేసుకోవాలి

### - న్యాయ చైతన్య సదస్సులో మాజీ ఏజీపీ సుబ్రమణ్యం

మధిర జూలై 17 ప్రభాతవార్త :



భవిష్యత్తు ఉజ్వల చేసుకునేందుకు బాల్యం విలువైనదని నేటి విద్యార్థులు విద్యార్థి దేశనుండే లక్ష్యం దిశగా అడుగేయాలని ప్రముఖ న్యాయవాది మాజీ ఏజిపి దేవరపల్లి సుబ్రహ్మణ్యం అన్నారు. అంతర్జాతీయ న్యాయ దినోత్సవం ను పురస్కరించుకొని గురువారం మడుపల్లి లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో న్యాయ చైతన్య సదస్సు ను హెచ్ఎం తోట నరసింహులు నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, భారత న్యాయ సంహిత, ఫోక్సో, బాల నేరాలు, సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలు, మత్తు పదార్థాల స్మగ్లింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలిసి తెలియక చేసే చిన్న చిన్న పొరపాటుతో ఎంతో విలువైన జీవితాలు నాశనం అవుతున్నాయని, విద్యార్థులకు చట్టం పట్ల సరైన అవగాహన ఏర్పాటు చేసుకుంటూ తద్వారా భవిష్యత్తులో ఉన్నతమైనటువంటి పౌరులుగా బాధ్యతాయుతమైన జీవితాన్ని ఆనందంగా గడపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏపిసి చైర్ పర్సన్ వేమిరెడ్డి నాగలక్ష్మి, బూసా కోటేశ్వరరావు, జ్ఞానేశ్వర చారి ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు

### - మహిళల అభివృద్ధి సంక్షేమానికి సర్కారు ప్రాధాన్యత

### - డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

కామేపల్లి, జూలై 17 ప్రభాతవార్త :

అర్హులైన వారందరికీ ప్రజా పాలన ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసి ఆదుకుంటుందని మాజీ జెడ్పి టిసి సభ్యులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాలకు చెంది న లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను ఇల్లందు సింగరేణి గ్రౌండ్లో గురువారం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల ను ప్రజలు, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కామేపల్లి మండలానికి 1020 కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసిం దని తెలిపారు. ఆడబిడ్డల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కొమ్మినేపల్లి పంచాయతీ నుండి డ్వాక్రా మహిళలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాలకు భారీగా హాజ రయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ నరసింహ నాయక్, శీలం పుల్లయ్య, పాటిబండ్ల ప్రసాద్, భుక్యా నాగేంద్రబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి రామయ్య భూములు రామసేవకులకే దక్కాలి

- -గడ్స్ ఉంటే అన్యమతస్తుల భవనాలను తొలగించాలి
- -పురుషోత్తపట్నం వాసులతో శాంతియుతంగా చర్చించాలి
- -దేవాదాయ శాఖ అధికారులు జులుం ప్రదర్శించడం సబబు కాదు
- -భక్తులు బాధపడితే రాముడు భద్రాచలంలో ఆనందంగా ఉండడు
- -ఆనందాశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

రామయ్య భూముల్లో వ్యవసాయం చేస్తున్న హిందూ భక్తులపై దేవాదాయ శాఖ అధికారుల జులుం సబబు కాదని, గడ్స్ ఉంటే అన్యమతస్తుల భవనాలను తొలగించాలని ఆనందాశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీనివాసానందసరస్వతి స్వామిజీ అన్నారు. గురువారం పురుషోత్తపట్నం వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో స్వామితో పాల్గొన్నారు. ముందుగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనం చేసుకున్నారు. అనంతరం సమీపంలోని భద్రాద్రి దేవస్థానంకు చెందిన భూములు ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరిసీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలోని పురుషోత్తపట్నంకు వెళ్ళారు. అక్కడికి చేరుకున్న స్వామిజీకు పురుషోత్తపట్నం వాసులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆ గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురుషోత్తపట్నం గ్రామపెద్దలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ ... రామయ్య భూముల్లో వ్యవసాయం చేస్తున్న రైతులపై దేవాదాయ శాఖ అధికారులు తమ అధికార తాలూకా జులుం ప్రదర్శించడం సరికాదని, దేవస్థానం భూమిలోని 12 ఎకరాలలో ఉన్న అన్యమతస్తులకు చెందిన భవనాలను, చర్చిని తొలగించాలని అన్నారు. ముందు ఆ భవనాలను తొలగించిన అనంతరమే రైతులతో మాట్లాడాలని, ఆ భవనాలను వైపు కనీసం చూడకుండా సామాన్య రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఒకరికి ఒక న్యాయం, మరొకరికి ఒక న్యాయం చేయడం సరికాదన్నారు. రామసేవకులైన హిందువులకే భూములు దక్కాలని వ్యాఖ్యానించారు. భద్రాద్రి రామయ్యపై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు చిత్తశుద్ధి ఉందని తెలిపారు. రాజాకార్ల కాలం నుంచి ఎక్కడి నుంచో వచ్చి



ఇక్కడ రాముడిని నమ్ముకున్న పురుషోత్తపట్నం వాసులను వేధింపులకు గురి చేయవద్దన్నారు. తప్పకుండా పురుషోత్తపట్నం వాసులకు న్యాయం జరగాలని, అదేవిధంగా భద్రాద్రి రామయ్యకు న్యాయం జరగాలని, ఈ సమస్యను ఇరు రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిస్తామని అన్నారు. పురుషోత్తపట్నం వాసులు బాధపడితే రాముడు భద్రాచలంలో ఆనందంగా ఉండడని, భద్రాచలం పరిసర ప్రాంతాల్లో ప్రజలు కన్నీరు పెడితే రాముల వారు పూజలు స్వీకరించరని తెలిపారు. వెనక ముందు ఆలోచించకుండా వచ్చి సమస్యను జటిలం చేసి హిందూ సమాజానికి మచ్చ తెచ్చేలా ప్రవర్తిస్తున్న అధికారులకు స్వస్తి పలికి సామరస్య పూర్వమైన కమిటీలను వేయాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. తక్షణమే సెయింట్‌ఫాల్స్ స్కూల్ తొలగించే ప్రక్రియ నేటి నుంచే మొదలుపెట్టాలని తెలిపారు. పురుషోత్తపట్నం వాసులు కూడా కోపతాపాలకు వెళ్ళకుండా సామరస్యంగా అధికారులకు సహకరి ంచాలని సూచించారు. అనంతరం సాధు పరిషత్ గౌరవా ధ్యక్షుడు నారాయణరావు మాట్లాడుతూ ... ఈ భూ సమస్య గత 8 దశాబ్దాలుగా కొనసాగుతుందని, కానీ దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటికిప్పుడు రైతులపై పడడం చాలా అన్యాయమని, కోపతాపాలకు వెళ్లకుండా సామరస్యంగా గ్రామస్తులను కమిటీగా ఏర్పాటు చేసి, ఎండోమెంట్ అధికారులు కూడా కమిటీగా ఏర్పడి సామరస్యంగా పరిష్కరించుకోవాలని, హింసాత్మకధోరణి విడనాడాలని అన్నారు. ఎండోమెంట్ అధికారులు దేవాదాయ భూములను ఇష్టానుసారంగా అమ్మేసి, న్యాయంగా తరతరాలుగా నుంచి ఈ భూమిని నమ్ముకున్న వారికి అన్యాయం చేస్తామంటే సాధూపరిషత్ ఒప్పుకునే ప్రసక్తే లేదని తెలిపారు. ఇరు రాష్ట్ర ముఖ్యమంత్రులు రాముడంటే భక్తి, భయం, గౌరవం కలిగిన వారని, తప్పకుండా ఈ సమస్యను గుర్తించి పరిష్కరిస్తారని నమ్ముతున్నామని, త్వరలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి ఈ సమస్యను విన్నవించి రైతులకు సహాయం చేసేందుకు ప్రయత్నిమన్నారు. రైతులు కూడా ఐక్యమత్యంగా ఉండి మతమార్పిడిలు మార్పించాలని, దేవస్థానంకు చెందిన భూమిలో అన్యమతస్తులు వ్యాపారం పెడితే స్థానికుల సహాకారం లేకుండా అబివృద్ధి చెందదని, నాడు 1998లో ఏ జీవో ప్రకారం అన్యమతస్తులకు దేవాదాయ శాఖ అధికారులు ఏ జీవో ప్రకారం అప్పగించారో, ఆ జీవో ప్రకారమే మేము కూడా డబ్బులు కడతామని చెప్పి ఉండాల్సింది అని, ఆనాడే ప్రశ్నించకుండా తప్పు చేశారని పురుషోత్తపట్నం వాసులతో అన్నారు. ప్రశ్నించి ఉండి ఉంటే అన్యమతస్తులకు ఇచ్చిన జీవో అయిన క్యాన్సల్ అయ్యేదని, లేదా మీకు న్యాయం జరిగేదని తెలిపారు. నేడు మీరు పండించిన పంట మీకు అందే సమయానికి దేవాదాయ శాఖ అధికారులు వచ్చి దౌర్జన్యం చేస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని, అప్పుడు కోర్టులో జమ చేసి కేసు గెలిచిన అనంతరం ఎవరివైపు న్యాయం వారికి చెందుతుందని సూచించారు. భద్రాద్రి రాముడు ఆయన అవతారం అయిపోయాక ఎలాగైతే భక్తుడి కోసం వచ్చి భద్రాచలంలో వెలిసాడో అదేవిధంగా మీ కోసం మరలా వస్తాడని అన్నారు. కావున రాజకీయాలకు అతీతంగా కమిటీగా ఏర్పడి ఒక మంచి న్యాయవాదికి పెట్టుకుని న్యాయస్థానాన్ని ఆశ్రయించి సామరస్యంగా పరిష్కరించుకోవాలని మీరే గెలిచే అవకాశం ఉందని జోష్యం చెప్పారు. ఈ సమావేశంలో కురిచేటి రామచంద్రమూర్తి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం భద్రాచలంలంలోని అంబాసత్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బీజేపీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ .. రామయ్య భూముల రక్షణే అంతిమలక్ష్యమని, భూ వివాద విషయంలో బీజేపీ పార్టీపై బీఆర్‌ఎస్ పార్టీ బురదజల్లే ప్రయత్నం చేస్తుందని, గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు అప్పుడెందుకు రామయ్య భూముల రక్షణకు పాల్పడలేదని ప్రశ్నించారు. ఇటువంటి చేష్టలు మానుకోవాలని హితవు పలికారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- -కాంగ్రెస్ అంటేనే కరెంటు..
- -మహిళలు ఆర్థికంగా ఎదగాలి.. కోటి మందిని కోటీశ్వరులు చేస్తాం..
- -మహిళా శక్తి సంబరాల్లో మంత్రులు పొంగులేటి, సీతక్క..
- -ఇల్లందులో 5,300 సంఘాలకు రూ.4.85 కోట్ల రుణాలు.. కొత్త రేషన్ కార్డుల పంపిణీ



ఇల్లందు, జూలై 17, ప్రభాతవార్త:

మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందే వరకు, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేవరకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం ఇల్లందు జెకె కాలనీ బ్లాక్ డైమండ్ స్టేడియంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల దీవెనలు, ఆశీస్సులతో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి18 నెలలు పూర్తి చేసుకుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అర కొరా మంచి పనులను కొనసాగిస్తూ, ప్రజల కోరికలు తీరుస్తూ, ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు రూ.22,500 కోట్లతో మంజూరు చేశామన్నారు. ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పొందిన ఆడబిడ్డల కళ్ళలో ఆనందం చూస్తుంటే కొందరు ఓర్వలేక పోతున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల చేస్తుందని, ఎక్కడా కూడా నిధుల సమస్య లేదని అన్నారు. కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఉగాది నుండి 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని చెప్పుకొచ్చారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని, మహిళల కోసం రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. పేదవాడి ఆరోగ్యాన్ని కాపాడాలని, రాజీవ్ ఆరోగ్య శ్రీ లబ్దిని 10 లక్షలకు పెంచామని అన్నారు. గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఉద్దేశ్యంతో సంవత్సరానికి 21 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామన్నారు. మొదటి సంవత్సరం రూ. 21,632 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని అన్నారు. జూలై 12 నుంచి జూలై 21 వరకు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసి కరెంట్ వ్యాపారం నిర్వహించేలా, రైస్ మిల్లుల నిర్వహణ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆర్టిసి సంస్థకు అద్దె బస్సులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో మహిళ సంఘాలకు 5 బస్సులను కేటాయించడం జరిగిందని, ప్రతి బస్సుకు ప్రతి నెల రూ. 69 వేల చొప్పున 5 బస్సులకు రూ. 3.47 లక్షలతో 7 ఏళ్ల పాటు కొనసాగడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కూడా మహిళల ద్వారానే చేపడుతున్నట్లు, ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులు, నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల మహిళా కమిటీలచే చేపడుతున్నట్లు అన్నారు. ప్రతి వ్యాపారంలో మహిళలను భాగస్వామ్యం కల్పిస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు 2 లక్షల రూపాయల లోన్ బీమా, 10 లక్షల రూపాయల ప్రమాద బీమా కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. పాఠశాల ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి సరఫరా చేస్తున్నామని, మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ ప్రతి మండలంలో అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ఇల్లందు నియోజకవర్గంలోని 215 పనుల్లో రూ. 6.60 కోట్లను కేటాయించడం జరిగిందని, ఇప్పటికే ఆరు కోట్లు నిధులు మంజూరు అయ్యాయి అన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో 4,500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరిగిందని, ఇంటికి భద్రత ఉండాలని లక్ష్యంతో ఆడబిడ్డల పేరుపై ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. 5 లక్షలు ఇంటికి ఇచ్చిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని అది కేవలం తెలంగాణ ప్రభుత్వమే అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపుల నిర్మాణం గత ఇందిరమ్మ హయాంలోనే జరిగిందన్నారు. ఇప్పుడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారన్నారు. ఒకప్పుడు ఆడవారు ఇంటికే పరిమితమయ్యేవారని, రాను రాను గత అంధకారం నుండి ఇప్పుడు వెలుగులోకి వచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మంది మహిళా సభ్యులు మహిళా గ్రూపుల్లో ఉండగా, కోటి మందికి చేర్చి, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ముందుకు వెళుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి క్రింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల్లో క్రొత్త సభ్యుల చేర్పు, కార్డులో ప్రతి సభ్యునికి 6 కిలోల సన్నబియ్యం, రైతు భరోసా, రైతు భీమా, రైతు రుణమాఫీ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు, ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. డ్వాక్రా మహిళలకు సోలార్ యూనిట్, ఆర్.టి.సి. అద్దె బస్సులు, స్త్రీ టీ లు, జీరాక్స్ సెంటర్లు, మహిళా సంఘాల్లో నమోదు కాని వారుంటే వెంటనే కావాలన్నారు. ప్రభుత్వం 1519 సంవత్సరాల వయస్సు, 65 సంవత్సరాలు దాటిన, దివ్యాంగులకు ప్రత్యేక సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకుందన్నారు. మహిళలు ముందుకు వస్తే ఎక్కని ఎత్తు లేదని, అందుకొని అవకాశం లేదని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని 5,300 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.4.85 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు, జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, డిఆర్డీవో పీడీ విద్యా చందన, జిల్లా ఎస్పి రోహిత్ రాజు, ఐటిడిఏ పిఓ రాహుల్, ఆర్డిఓ మధు, తహసిల్దార్ కోట రవి, ఎంపీడీవో దన్ సింగ్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పిఏసిఎస్ డైరెక్టర్ లక్కినేని సురేందర్, జనగం కోటేశ్వరరావు, మేకల మల్లిబాబు యాదవ్, మూల మధుకర్ రెడ్డి, నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపిడివో లు, మండల సమాఖ్య సభ్యులు, ఏపిఎంలు, మహిళలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సురక్షితమైన వ్యవస్థల పై త్రివేణీ లో అవగాహన సదస్సు



ఖమ్మం విద్యా విభాగం జూలై 17, ప్రభాత వార్త: బాల బాలికలకు అన్ని రంగాలలో సురక్షితమైన వ్యవస్థలను ఏర్పాటు చేయాలని బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారతరాణి ప్రభుత్వాన్ని కోరారు. స్కోప్ ఆర్ది చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక వైరా రోడ్ లోని త్రివేణి స్కూల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పిల్లలు అంతర్జాలని వినియోగించడం తప్పనిసరి అయిందని, కానీ వాటిని పిల్లలు సరైన రీతిలో వినియోగించి చదువుకు భవిష్యత్తుకు తోడ్పడేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉపాధ్యాయులపై ఉందన్నారు .సైబర్ సెల్ ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆన్లైన్ నేరాలు రోజు రోజుకి రెట్టింపు సంఖ్యలో నమోదు అవుతున్నాయని మన ఫోన్ లకు వచ్చే అనవసరమైన మెసేజ్లను లింకులను తెరవద్దని పొరపాటున తెరిస్తే మన వ్యక్తిగత వివరాలతో పాటు అకౌంట్లో డబ్బు కూడా మాయమవుతుందని సైబర్ నేరగాళ్లు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఈమెయిల్స్ ద్వారా సామాజిక మాధ్యమాల ద్వారా మెసేజ్ ల ద్వారా రకరకాల లింకులను పంపుతూ అమాయకులను ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్ది డైరెక్టర్ ఎంఎల్ ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ ప్రమీల, కోఆర్డినేటర్ లక్ష్మీ సుజాత, త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వివాదాస్పదమైన శ్రీశ్రీశ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ వ్యాఖ్యలు

**-అసలి విషయాన్ని మరిచిన వైనం**
**-దాడి ఘటనపై మౌనం**
**-ఆక్రమణదారులను హిందువులనే సాకుతో వెనకేసుకొస్తున్న హేయం**
**-గడ్స్ ఉంటే అన్యమతస్తుల భవనాలు కూల్చాలని సవాళ్ళు**
**-నిర్ఘంతపోయిన భక్తబృందం**
**-హిందువులైతే ఆక్రమించుకోవచ్చా అంటూ ప్రశ్నిస్తున్న మేధావి వర్గం**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు చెందిన భూములు సమీపంలో గల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్న విషయం విధితమే. ఆ గ్రామ వాసులు, దేవస్థానం అధికారులు ఆ భూములు మావంటే మావి అనే వివాదం చెలరేగగా దేవస్థానం యంత్రాంగం న్యాయస్థానాన్ని ఆశ్రయించగా ఏపీ హై కోర్టు ఆ భూములు భద్రాద్రి దేవస్థానంకు చెందినవేనని తేల్చి చెప్పింది. ఈ క్రమంలో మరలా దేవస్థానానికి చెందిన భూమిలో కొందరు నూతన భవన నిర్మాణం చేపడుతుండగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, దేవస్థాన అధికార యంత్రాంగం, అర్చకబృందం ఆపేందుకు వెళ్ళారు. అక్కడ జరిగిన పరస్పర తోపులాటలో ఎల్.రమాదేవి ఉక్కిరిబిక్కిరికి లోనై స్పృహ కోల్పోయి ఆసుపత్రి పాలయ్యారు. దీంతో ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించిన విషయం తెలిసిందే.

ఈ తరుణంలో ఆనందాఆశ్రమ పీఠాధిపతులు, ఆంధ్రప్రదేశ్ సాదుపరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీశ్రీశ్రీనివాసనంద సరస్వతి స్వామీజీ గురువారం పురుషోత్తపట్నంలో ఆ గ్రామవాసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో ఆయన మాట్లాడిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. సమావేశంలో స్వామితో పాటు వచ్చిన విశ్వహిందూ పరిషత్ నాయకులు స్వామిజీ వ్యాఖ్యలకు నిర్ఘంతపోయి సమావేశం మధ్యలోని నెమ్మదిగా జారుకున్నారంటే అతిశయోక్తి కలుగకమానదు. వివరాలలోకి వెళితే ...

స్వామిజీ అసలి విషయాన్ని వదిలేసి ఆక్రమణదారులకు వత్తాసు పలకడం ఏమిటని, ఇటీవల జరిగిన దాడి ఘటన గురించి ప్రస్తావించకుండా ఆక్రమణదారులను హిందువులు అనే సాకుతో వెనుకేసుకురావడమేమిటని, పైగా గడ్స్ ఉంటే అన్యమతస్తుల భవనాలను కూల్చాలని సవాళ్లు విసరడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. హిందువులైతే భద్రాద్రి రామయ్య ఆస్తులను ఆశ్రమించుకోవచ్చు అని స్వామిజీ ఉద్దేశ్యమా అని, అసలు నూతన నిర్మాణాలను ఆపేందుకు దేవస్థానం అధికారులు వెళ్తే ... ఎప్పుడో నిర్మించి ఉన్న భవనాలను కూల్చమనడమేమిటి, అవి కూల్చిన తరువాతనే రైతుల వద్దకు దేవాదాయ శాఖ అధికారులు రావాలని అనడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. రైతులు అని స్వామిజీ వ్యాఖ్యానించారు కానీ .. దేవస్థానంకు చెందిన భూమిలో వ్యవసాయ సాగు జరుగుతుందా ... వాణిజ్య సాగు జరుగుతుందా ... అసలు ఆ భూములలో ఏ పంట ఉందో స్వామిజీకు తెలుసా అని అంటున్నారు. కనీసం దాడి జరిగిన ఘటనను పరిశీలించకుండా కేవలం ఆక్రమణదారులకు వత్తాసు పలకడమేమిటని రామభక్తులు విమర్శలు గుప్పిస్తున్నారు.

అంతే కాకుండా పురుషోత్తపట్నం వాసులు బాధపడితే రాముడు భద్రాచలంలో ఆనందంగా ఉండడు అనడమేమిటి..? రాముడిని నమ్ముకున్న వారికి అన్యాయం జరగదని ఆక్రమణదారులతో ఆనడం వెనుక ఆంతర్యం ఏమిటని సతమతవుతున్నారు.ఆయన వర్గీయులు కొంతమంది మాట్లాడుతూ ... ఆనాడు రాముడు రామావతారం అనంతరం భక్తుడు కోసం మళ్ళీ వచ్చి భద్రాద్రిలో వెలిసినట్టు మీ కోసం మళ్ళీ భద్రాద్రి రాముడు దిగి వస్తాడు అని ఆక్రమణదారులతో ఆనడం తీవ్ర చర్చలకు దారి తీసింది. వీరంతా ఆక్రమణదారులను రైతులు, హిందువులు అనే సాకుతో ప్రోత్సహిస్తున్నారా అని దేవస్థాన పరిసర భద్రాద్రి, ఆటో యూనియన్ నాయకులు, పలువురు భక్తులు అనుమానాలను వ్యక్త పరుస్తున్నారు. ఏది ఏమైనా రామయ్య భూముల వివాహంలో పరస్పర వివాదాలకు స్వస్తి పలికి న్యాయం చేసేవిధంగా కృషి చేయడానికి పాటుపడాలా కానీ, లేని పోని ఆరోపణలతో నూతన వివాదాలకు తెర లేపవొద్దని పలువురు మేధావులు హితవు పలుకుతున్నారు.




## డిజేబులిటీ గ్రూప్‌కు వడ్డీ లేని రుణాలు పంపిణీ



ఖమ్మం కార్పోరేషన్ జులై 17 ప్రభాత వార్త: ఏపీజీవీబీ (ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్), ఇల్లందు ఎక్స్ రోడ్ బ్రాంచ్ ద్వారా బాలాజీ డిజేబులిటీ గ్రూప్ సభ్యులకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆధ్వర్యంలో లబ్ధిదారులకు రుణాలు అందజేశారు. స్వయం ఉపాధి, స్వావలంబన దిశగా ముందుకెళ్లేందుకు ఈ విధమైన రుణ సదుపాయాన్ని కల్పించినందుకు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బాలాజీ గ్రూప్ సభ్యులు, టీఎంసీ సుజాత,సీవో సల్మా పాల్గొన్నారు.

## మున్నూరు కాపు ముద్దుబిడ్డకి అభినందనలు

**: శెట్టి రంగారావు**



ఖమ్మం కార్పొరేషన్ జులై 17 ప్రభాత వా ర్త విద్యార్థి సంఘం నుండి ఎన్ ఎస్ యు నుండి ఈ స్థాయికి ఎదిగిన మున్నూరు కాపు బిడ్డ పసుపులేటి వీరబాబును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమించిన సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర , ఖమ్మం జిల్లా మున్నూరు కాపు నాయకులు శెట్టి రంగారావు అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో కాపు సంఘం నేతలు పొదిల రవి కుమార్,కొత్తా సీతారాములు, పసుపులేటి దేవేందర్, మహిళా నాయకురాలు శ్రీమతి పగడాల మంజుల,పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు,తాళ్లూరి హనుమంతరావు, కనిశెట్టి నర్సయ్య,కల్లూరి సోమనాథం,ఖమ్మం నగర కార్పొరేటర్ రాపర్తి శరత్, నగర అధ్యక్షుడు మదూరి పూర్ణ చందర్ రావు,చెరుకూరి పూర్ణ ,సముద్రాల శ్రీనివాస రావు,గంగిశెట్టి శ్రీను, జివివిఎల్ నరసింహారావు, కొండపల్లి వెంకటేశ్వరరావు మరియు టి జయప్రకాష్ తదితరులు వున్నారు. ఈ సందర్భంగా ఈ పదవి ఇచ్చి మున్నూరు కాపుల ప్రాధాన్యతలను గుర్తించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ వారు హర్షం వ్యక్తం చేశారు.

# అశ్వారావుపేట పట్టణాన్ని సుందరీకరిస్తాం

**దొంతికుంట చెరువుకు రింగ్ బండ**
**మార్నింగ్ వాక్‌లో మంత్రి పొంగులేటి**

అశ్వారావుపేట రూరల్,ప్రభాతవార్త: అంతర్రాష్ట్ర సరిహద్దులో ఉన్న అశ్వారావుపేట పట్టణాన్ని అన్ని మోలిక సదుపాయాలతో అభివృద్ధి చేసి, సుందరీకరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం అశ్వారావుపేట రింగ్ రోడ్ నుండి దొంతికుంట చెరువు వరకు మంత్రి పొంగులేటి మార్నింగ్ వాక్ అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్ట్ పిఓ రాహుల్‌లతో కలసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి ప్రజలను పలకరిస్తూ వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో జరుగుతున్న సెంటర్ లైటింగ్ పనులను పరిశీలించి గుత్తేదారులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇటీవల లగా మున్సిపాలిటీగా ఏర్పడిన అశ్వారావుపేట పట్టణ అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దొంతికుంట చెరువు పరిసరాలలో ఎనిమిది మీటర్ల వెడల్పుతో రింగ్ బండ్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ ప్రాంతాన్ని ప్రజల కోసం విశ్రాంతి కేంద్రంగా అభివృద్ధి చేయాలని, వాకింగ్ ట్రాక్‌లు, పచ్చదనం కలిగిన పార్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పట్టణంలోని రహదారుల వెంట చెత్త వెంటనే తొలగించేలా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచేందుకు మురుగునీరు శుద్ధి చేసే ప్లాంట్ ఏర్పాటు, డ్రైనేజీ డ్రైన్ల నిర్మాణం, విద్యుదీకరణ వంటి పనులు విడతల వారీగా చేపడతామన్నారు.





ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో గిరిజన ప్రాంతమైన అశ్వారావుపేట నూతన మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు రహదారుల సుందరీకరణ, సెంట్రల్ లైటింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసుపత్రి పనులను పొంగులేటి పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, ఆర్అండ్‌బి అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుని కుటుంబానికి అండగా నిలవాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 17 ః

రేగులగండి గ్రామానికి చెందిన సింగరేణి కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుడు కుంజా జగన్ ఇటీవల పొలం పనులు చేస్తుండగా పిడుగుపాటుకు గురై చనిపోయాడని, అతని భార్య కుంజా దేవికి కాంట్రాక్టు ఉద్యోగం ఇప్పించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ గురువారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం శ్రీనివాసాచారిని కలిసి వినతిపత్రం అందజేశారు.



అదేవిధంగా తన భర్తకు ప్రమాదభీమా పథకం వర్తించే విధంగా సింగరేణి యాజమాన్యం తగుచర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ మణుగూరు ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్, పారిశుధ్య కార్మికులు కారం భీమయ్య తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి అధికారులకు ఆత్మీయసన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 17 ః

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా డీజీఎం(సివిల్)గా బాధ్యతలు చేపట్టిన శివప్రసాద్, మణుగూరు ఏరియా నుంచి ఎస్‌టీపీపీకి బదిలీపై వెళుతున్న సివిల్ ఎస్ఈ బీవీవీఎన్.పాత్రుడులకు గురువారం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఆధ్వర్యంలో ఆత్మీయసన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి అధికారులకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్డీ నాసర్‌పాషా, ఏరియా నాయకులు ఆంగోత్ మంగీలాల్, కుంటా



రవికుమార్, సంగం ప్రకాష్, తుంగల సాంబశివరావు, కారంపూడి బాబు, మోతీలాల్, సివిల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సికిల్‌సెల్ పరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 17 ః



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఎంజేపీటీబీసీ(బాయ్స్) స్కూల్ నందు గురువారం సికిల్‌సెల్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ నిషాంత్‌రావు సీజనల్‌వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, రమ్యశ్రీ, సుమ, రవి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి భూనిర్వాసితులకు న్యాయం చేయాలి

**- ఎకరానికి రూ.50లక్షల నష్టపరిహారం ఇవ్వాలి**

**- ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో**

**మణుగూరులో రాస్తారోకో**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 17 ః

సింగరేణి ఓపెన్‌కాస్ట్‌ల విస్తరణలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ప్రకటించాలని, భూనిర్వాసితులకు ఎకరాకు రూ.50లక్షల నష్టపరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీతో పాటు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం మణుగూరులో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సురక్షాబస్టాండ్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి మాట్లాడారు. మండలంలోని తిర్లాపురం గ్రామంలో మణుగూరుఓసీ విస్తరణ కోసం సింగరేణి సంస్థ యాజమాన్యం,




రెవెన్యూశాఖ చేస్తున్న భూసేకరణను వెంటనే రద్దుచేయాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు, ఈసాల సురేష్, తాటి వెంకటేశ్వర్లు, వాగబోయిన చంద్రయ్య, వాగబోయిన శ్రీను, చంద్రకళ, సాంబశివరావు, రవి, వెంకటరమణ, సోలం హరిశంకర్, మడి రమేష్, కోండ్రు నాగేందర్, చందా రామకృష్ణ, కుర్సం రవి, సింగా రవిబాబు, అచ్చయ్య, పద్దం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన నాగెల్లి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 17 ః



బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కల్వకుంట తారక రామారావును హైదరాబాద్ తెలంగాణ భవన్ నందు గురువారం మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వితరణ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 17 ః

మణుగూరు భవన నిర్మాణ కార్మికసంఘం ఆధ్వర్యంలో ఇటీవల ప్రమాదవశాత్తూ గాయపడిన బావికూనవరం గ్రామానికి చెందిన రాయల సాంబశివరావుకు రూ.6వేలతో పాటు నిత్యావసర వస్తువులు వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం భాస్కర్, తనుగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**- ముఖ్య అతిథిగా హాజరైన బిటిపిఎస్ సిఈ**

పినపాక ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఉప్పాక గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బిటిపిఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు,పెన్నులు జామెట్రీ బాక్సులు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు అందజేశారు. అనంతరం సిఈ బిచ్చన్న మాట్లాడుతూ బిటిపిఎస్ ఉద్యోగులు సామాజిక సేవ చేయాలనే ఉద్దేశంతో సంస్థ సమీప గ్రామాల ప్రజలకు సాయం అందించేందుకు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం వలన వారికి ఉజ్వల భవిష్యత్తును




అందించిన వారవుతామన్నారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న బిటిపిఎస్ ఉద్యోగుల హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమనికి ముఖ్య అతిథిగా వచ్చిన సి ఈ బిచ్చన్న ను ఘనంగా శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిటిపిఎస్ ఉద్యోగులు రామ్ ప్రసాద్,పార్వతి, ఎంఈఓ నాగయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం రమణ, పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ సంచుల రీసైక్లింగ్ ఫ్యాక్టరీ పెట్టొద్దు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 17 ః



మణుగూరు పట్టణంలోని శివలింగాపురం గ్రామంలోప్లాస్టిక్‌సంచుల రీసైక్లింగ్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేయవద్దని కోరుతూ ఆ గ్రామస్తులు జిల్లా కలెక్టర్, తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్లకు గురువారం వినతిపత్రాలు అందజేశారు. ఈ ఫ్యాక్టరీ విషతుల్యమైనటువంటిదని, ప్రజలు అనేకరోగాలతో అనారోగ్యం పాలయ్యే అవకాశముందని, ఊరుమధ్యలో ఫ్యాక్టరీ పెట్టొద్దని దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## మండలంలో పర్యటించనున్న కేటీఆర్

**- ఏర్పాట్లు పరిశీలించిన రేగా**

కరకగూడెం,ప్రభాతవార్త:

మండలంలో శుక్రవారం జరగనున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా



మండలంలోని బట్టుపల్లి స్టేడియంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ ల్యాండింగ్ ప్రదేశాన్ని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పరిశీలించారు.ఆయనతో పాటు ఆర్ అండ్ బీ డిపార్ట్‌మెంట్ డిఈ సతీష్, ఏడుళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. వీవిపి పర్యటన నేపథ్యంలో అన్ని భద్రతా ఏర్పాట్లు, రవాణా, ట్రాఫిక్ నిర్వాహణ, ప్రజల రాకపోకలపై సమీక్ష నిర్వహించారు. పర్యటన విజయవంతంగా జరిగేందుకు అధికారులతో పాటు పార్టీ శ్రేణులు సన్నద్ధంగా ఉన్నారు.

# ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, పాఠశాలలో సౌకర్యాల కోసం ధర్నా

ఇల్లందు అర్బన్, జూలై 17 ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించకుండ చేపట్టిన బడిబాట కార్యక్రమంతో విద్యా లక్ష్యాలు నెరవేరకుండా ప్రభుత్వ విద్య విధ్వంసానికి గురవుతుందని పి డి యస్ యూ పట్టణ అధ్యక్షులు బి. సాయి,కోశాధికారి గంగాధర గణేష్ అన్నారు. పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇల్లందు పట్టణం లో గర్ల్స్ హైస్కూల్ వద్ద తమ సమస్యలు పరిష్కరించాలని గురువారం విద్యార్థులు పి డి యస్ యూ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి వరకు కేవలం ఒకే ఒక్కరు ఉపాధ్యాయులు ఉండి పాఠ్యాంశాలు బోధిస్తున్న దౌర్భాగ్య పరిస్థితి ఉందని ఇద్దరు మాత్రమే టీచర్లు ఉన్న పాఠశాలు అనేక ఉన్నాయని వారు తెలిపారు. మూత్ర శాలలు,మరుగుదొడ్లు ఉపయోగాలు లేని పాఠశాలలు,రక్షిత మంచినీళ్లు లేని పాఠశాలు,కంప్యూటర్లు లేని పాఠశాలలు ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పట్టింపు లేకుండా బడిబాట కార్యక్రమాలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్యాశాఖ మంత్రి లేని దుస్థితి ఉందని అంతేకాకుండా రాష్ట్రంలో 29 జిల్లాలలో డీఈఓ పోస్టులు లేవని 539 మండలాలలో ఎంఈఓ పోస్టులు కేటాయించకుండానే



విద్యా సంవత్సరం ప్రారంభించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థులు లేరనే సాకుతో 2000 పాఠశాలలను మూసి వేస్తున్నారని సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వ పాఠశాలను మూసివేస్తే ప్రభుత్వ విద్యను ఎవరు కాపాడుతారని అన్నారు. రాష్ట్రంలో అనేక పాఠశాలలలో విద్యార్థినీలకు టాయిలెట్ సౌకర్యం లేవని ఇంతటి దౌర్భాగ్య పరిస్థితిలో కాంగ్రెస్ పాలన ప్రజా పాలన ఏవిధంగా అవుతుందని వారు ప్రశ్నించారు. అప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మధ్యాహ్నం భోజన పథకంలో మెనూ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ ఇల్లందు పట్టణ నాయకులు అబ్దుల్ గని, మహేష్, శ్రావణి, భార్గవి, కీర్తికా, సింధు,ఇందు, శ్వేత,నవ్య,దివ్య తదితరులు పాల్గొన్నారు.

# స్మారక స్థూపాలు ఆవిష్కరణ సభ విజయవంతం

## - సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా

ఇల్లందు ఆర్బన్, జులై 17 ప్రభాతవార్త :

అమరుల స్మారక స్థూపాల ఆవిష్కరణ సభను విజయవంతం చేసిన ప్రజలకు,విప్లవ శ్రేణులకు, పాత్రికేయ మిత్రులకు, ఆర్థికంగా, హార్దికంగా సహకారాన్ని అందించిన అన్ని వర్గాల ప్రజానీకానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ప్రజాపంథా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు చంద్ర అరుణ,నాయిని రాజు జిల్లా సహాయ కార్యదర్శి, విప్లవ అభినందనలను తెలియజేశారు. గురువారం ఎల్లన్న ట్రస్ట్ భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ, నేడు దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు ఎర్రజెండా లేకుండా చేస్తామని కలలుగంటున్న నేపథ్యంలో పీడీత ప్రజల కోసం పనిచేసిన త్యాగమూర్తుల జ్ఞాపక స్మృతి చిహ్నాలను చారిత్రాత్మకంగా నిలిపి భవిష్యత్ తరాలకు సజీవ సాక్షాలుగా నిలిపేందుకు




అమరుల స్మారక స్తూపాలు నిలుస్తాయని వారు తెలిపారు. అమరుల స్మారక స్తూపాల ఆవిష్కరణ సభను విజయవంతం చేసిన ఇల్లందు ప్రాంత ప్రజానీకానికి విప్లవ జేజేలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి, ప్రజాపంథా జిల్లా నాయకులు బుర్ర వెంకన్న,ఆర్ బోసు, ఇల్లందు పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న, పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, ప్రజాపంథా ఇల్లందు పట్టణ నాయకులు వేముల గురునాథం తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ యూరియా అందించాలి: ఆవునూరి మధు

ఇల్లందు టౌన్, జూలై 17, ప్రభాతవార్త:



రైతులందరికీ పూర్తిస్థాయిలో యూరియా అందించాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత ఆవునూరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు అపార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 34,000 ఎకరాల్లో మొక్కజొన్న పండిస్తున్నారన్నారు. అయితే యూరియా సరిపడక రైతులు పంట నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయి అన్నారు. తక్షణమే కొమరారం, చలసముద్రం గ్రామపంచాయతీలలో ఎరువుల గోడౌన్లను ఏర్పాటు చేయాలన్నారు. ఇదేవిధంగా ఎరువుల కొరత సృష్టిస్తే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి ప్రసాద్, ఎట్టి నరసింహారావు, రైతులు పాల్గొన్నారు.

## పొంగులేటి కి వినతి పత్రం అందించిన ఎన్.డి..

రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరత సమస్యను వెంటనే తీర్చాలని, సీతారామ ప్రాజెక్టు నీళ్లను జిల్లాలోని అన్ని ప్రాంతాలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని న్యూ డెమోక్రసీ రాష్ట్ర నేత ఆవునూరు మధు ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి స్థానిక సింగరేణి గెస్ట్ హౌస్ లో వినతిపత్రం అందించారు. అదేవిధంగా కొమరారం, బోడులను మండలాలుగా, ఇల్లందును రెవెన్యూ డివిజన్ గా చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు మధు తెలిపారు.



# అవగాహనతోనే క్షయ వ్యాధి నివారణ

## - టీబీ రహిత సమాజ నిర్మాణమే అందరి లక్ష్యం

## - కావాలి పల్లె దవాఖాన డాక్టర్ తనుషా, హెచ్ఈవో కే.వెంకటేశ్వర్లు

కామేపల్లి, జూలై 17 ప్రభాతవార్త :

టీబీ ముక్త్ భారత్ కా ర్యక్రమం లో భాగంగా కామే పల్లి మండల పరిధిలోని తాళ్ల గూడెం,పింజరమడుగు,టేకు ల తండా,సూర్య తండ గ్రామా లలో 104 మంది నుండి పరీక్ష నిమిత్తం తెమడను సేకరించ డం జరిగినది.టిబి రహిత సమాజ నిర్మాణమే అందరి ధ్యేయం కావాలని పల్లె దవా ఖానా వైద్యురాలు తనుషా ఈ సందర్భంగా అన్నారు.టీబీ వ్యాధిని అవగాహనతోనే న యం చేయవచ్చునని తెలిపా రు.రెండు వారాల కంటే మిం చిన జ్వరము దగ్గు,బరువు తగ్గిపోవడం,ఆకలి లేకపోవడం దగ్గు తో పాటు రక్తం పడడం క్షయ వ్యాధి యొక్క లక్షణాలు అన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎంఓ,హెచ్ ఇ వో కె.వెంకటేశ్వర్లు,సూపర్వైజర్ డి. రాధాకృష్ణ, ఏఎన్ఎం లు కే.రే ణుక,చిన్ని,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.






ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సీజనల్ వ్యాధుల పట్ల ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి

ఇల్లందు అర్బన్, జులై 17 ప్రభాతవార్త :




సీజనల్ వ్యాధుల పట్ల ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం ప్రధాన వైద్యశాల డాక్టర్ డి. లలిత అన్నారు. ఏరియా జిఎం ఆదేశానుసారం జెకె పై ఓ సి మేనేజర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించినటువంటి అవగాహన సదస్సులో డాక్టర్ లలిత పాల్గొని మాట్లాడుతూ, వర్షాలతో ఎక్కువ నీరు నిలవడం ద్వారా దోమల బెడదత తీవ్రంగా ఉంటుందని, నివాస ప్రాంతాల్లో మురికి నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తద్వారా దోమలు దరిచేరవని డెంగ్యూ, మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలంలో కలుషితమైన నీరు, ఆహారం, ఈగలు మరియు దోమల వల్ల వ్యాధులు ప్రబాలే ప్రమాదం ఉంది. ముఖ్యంగా టైఫాయిడ్, కామెర్లు, విరోచనాలు, మలేరియా, డెంగ్యు వంటి వ్యాధులు ప్రబలుతాయి. కాచి చల్లార్చిన నీటిని త్రాగడం, బాగా ఉడికించిన ఆహారాన్ని తీసుకోవడం, నీటి పాత్రలపై, వంట పాత్రలపై మూత పెట్టి ఉంచడం, మల విసర్జన చేసిన తర్వాత, ఆహారం తినే ముందు చేతులను సబ్బుతో కడుక్కోవడం వంటి చర్యల ద్వారా ఆరోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. దోమలు పగటిపూట కుడతాయని, దోమ కుట్టిన ఐదు నుంచి ఎనిమిది రోజుల తర్వాత వ్యాధి లక్షణాలు కనిపిస్తుంటాయన్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతుండటం వల్ల దోమల బెడద ఎక్కువగా ఉంటుందని, దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను మట్టిలో పూడ్చడం, మురికి కాల్వల్లో చెత్త పేరుకోకుండా చూసుకోవడం, ఇంటి పరిసరాల్లో కొబ్బరి చిప్పలు పగిలిన కుండలు ఉంటే వాటిని తీసివేయడం ద్వారా దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవచ్చు దోమకాటు బారిన పడకుండా తగు జాగ్రత్తలు (దోమతెరలు, పొడవు చేతులుండే దుస్తులు) తీసుకోవడం వల్ల మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని అన్నారు. ఈ కాలంలోనే డెంగ్యూ వేగంగా వ్యాప్తి చెందుతుందని, ఈ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయో ప్రతి ఒక్కరూ తెలుసుకోవడం మంచిదన్నారు. డెంగ్యూను నివారించడానికి ఎలాంటి టీకాలు లేవు. దోమ కాటుకు గురి కాకుండా నివారణ చర్యలు మాత్రమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిలువ ఉంటే వారానికి ఒకసారి శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జే.కే.5గని మేనేజర్ పులి పుర్ణచందర్, రక్షణ అధికారి శివప్రసాద్ ,సంక్షేమ అధికారి ఇక్బాల్ షరీఫ్ ,గుర్తింపు సంఘం నుండి శ్రీనివాస రెడ్డి, ప్రాతినిధ్య సంగం నుండి రాము, అధికారులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ట్రిపుల్ ఐటి విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే

**అశ్వారావుపేట టౌన్, జ్యూలై 17 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్రిపుల్ ఐటి సీటు సాధించిన విద్యార్థులను స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఘనంగా సన్మానించారు. గురువారం స్థానిక హైస్కూల్‌లో హెచ్ఎం పి హరిత అధ్యక్షతన విద్యార్థులను అభినందించుటకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య లేనిదే అభివృద్ధి లేదని అందుకే విద్యారంగాన్ని వైద్య రంగాన్ని అభివృద్ధి చేయడానికి నిరంతరం శ్రమిస్తున్నానని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక శ్రద్ధతో చదవాలని 10వ తరగతిలో ఉన్నత మార్కులు సాధించాలని అన్నారు. ఒకే పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు ట్రిబుల్ ఐటీ సాధించడంలోనే ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయుల కృషి కనబడుతుందని అన్నారు. ట్రిపుల్ ఐటిలో ప్రవేశం పొందిన విద్యార్థినిలను



వారి తల్లిదండ్రులను, విద్యార్థులను తీర్చిదిద్దిన పాఠశాల హెచ్ఎం హరిత ను ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి నేను సైతం చేయూత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ప్రసాదరావు, కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## జ్యోతిబాపూలే పాఠశాలను తనిఖీ చేసిన మంత్రి పొంగులేటి

**అశ్వారావుపేట రూరల్, జ్యూలై 17 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో అశ్వారావుపేటలో గల మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణం సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, భద్రాచలం ఐటిడిఏ పీవో బి రాహుల్‌తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని విద్యా పరిస్థితులు, హాస్టల్ వసతులు, విద్యార్థులకు అందుతున్న ఆహారం, నీటిసరఫరా, శుభ్రత తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు అవసరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల అభిప్రాయాలను అడిగి సంతృప్తికరంగా ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అన్ని ఉత్తమంగా పనిచేయాలన్నదే సీఎం రేవంతరెడ్డి ఆశయమని వారి శ్రేయస్సు కోసం వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తూ నూతన మెనూ, సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఏ అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. హాస్టల్ యాజమాన్యానికి ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మెగా ఆధార్ క్యాంపుకు విశేష స్పందన

**- ఎంపీడీవో రవీంద్ర రెడ్డి**

**దమ్మపేట రూరల్ జులై 17 ప్రభాతవార్త :**

దమ్మపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మూడు రోజుల మెగా ఆధార్ క్యాంపుకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని ఎంపీడీవో రవీందర్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశానుసారం మెగా ఆధార్ క్యాంప్ మూడు రోజులపాటు నిర్వహించడం జరిగిందని ఈ మెగా క్యాంపు ద్వారా మొదటిరోజు 88 మంది, రెండవ రోజు 132 మంది మూడో రోజు 127 మంది తమ ఆధార్ సంబంధిత సమస్యలను పరిష్కరించుకున్నారని తెలిపారు. 58 మంది కొత్త ఆధార్ కార్డులు నమోదు చేసుకోగా, 298 మంది తమ ఆధార్ కార్డు సమస్యలను పరిష్కరించుకున్నారని మొత్తం 347 మంది ఈ మెగా క్యాంపును వినియోగించుకున్నారని చాలా రోజులుగా పరిష్కారానికి



నోచుకోని ఎన్నో సమస్యలు ఆధార్ కేంద్రం ద్వారా పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నేరుగా ప్రజల సమస్యల తక్షణమే పరిష్కారం అయ్యాయన్నారు. ఇంకా ఆధార్ సమస్య ఉన్నవారు కొత్తగా ఆధార్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన వారు తమ దగ్గర్లో ఉన్న ఆధార్ కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు.

## విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలి

**- కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు**

**కరకగూడెం, ప్రభాతవార్త:**

విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు ఉజ్వల భవిష్యత్తు అందించాలని కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు అన్నారు. గురువారం ఖిగూంజ్ సంస్థ సహకారంతో ఆధార్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులుభీతోలెం రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని గొల్లగూడెం,కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బ్యాగ్స్,నోటు పుస్తకాలు,ఆట వస్తువులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై పివిఎన్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవిజ్ఞాన ఉపాధ్యాయులు అభ్యసించడం వలన విద్యార్థులు ప్రతి రంగంలో ముందుంటున్నారు.విద్యార్థులు మంచి మార్గంలో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.సమాజ సేవలో ఎనలేని సంతృప్తి దాగివుంటుందని ప్రతీ ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని



పేర్కొన్నారు.విద్యార్థుల కోసం ఆధార్ స్వచ్ఛంద సంస్థ చేసిన సేవ అభినందనీయమని ప్రసంసించారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు సంస్థ నిర్వహకులు రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటర్లు విజయ్,సురేష్,ప్రధాన ఉపాధ్యాయులు నాగేశ్వరావు,రాధ,శ్రీను,సంస్థ సభ్యులు బట్ట బిక్షపతి,గుడ్ల రంజిత్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను మోడీ అమలు చేయాలి

**- కలెక్టరేట్ ఎదుట వర్షంలో ఏఐవైఎఫ్ నాయకుల నిరసన**

**కొత్తగూడెం టౌన్, జూలై 17 - ప్రభాతవార్త:**





ప్రధాని మోదీ ఎన్నికల హామీలో భాగంగా ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాట ఇచ్చారని, తీరా గద్దెనెక్కాక ఇచ్చిన హామీని విస్మరించారని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ ఫహీం అన్నారు. గురువారం సాయంత్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ వర్షంలో ఆందోళన నిర్వహించారు. ప్రధాని మోదీ ఎన్నికల హామీలో భాగంగా ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాట ఇచ్చారని, తీరా గద్దెనెక్కాక ఇచ్చిన హామీని విస్మరించారని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ ఫహీం అన్నారు. గురువారం సాయంత్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ వర్షంలో ఆందోళన నిర్వహించారు. కలెక్టరేట్ లోకి చొచ్చుకుపోయేందుకు నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఫహీం మాట్లాడుతూ.. కులం, మతం పేరుతో యువతను రెచ్చగొడుతూ ప్రధాని మోదీ మోసం చేస్తున్నారని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్లు కాదు కదా, రెండు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. కేంద్రం నూతన విద్యా హక్కు చట్టంను తీసుకువచ్చి బడుగు బలహీనర్గాలకు విద్యను దూరం చేస్తున్నట్లు దుయ్యబట్టారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ చూస్తోందన్నారు. రాజ్యాంగంలో ఒక్క అక్షరాన్ని మార్చిన ఆ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేయనున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇస్తానన్న హామీని వెంటనే నెరవేర్చాలన్నారు. లేదంటే కార్పొరేషన్ ల ద్వారా రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఖయ్యాం, అధ్యక్షుడు హరీశ్, సతీశ్, ఉపేందర్, చాంద్ పాషా, చంద్రగిరి ప్రసాద్, పడిపర్తి రాజు, శ్రీనివాస్, జాకీర్, మలోత్ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

## శాకాంబరి అలంకరణలో వాసవి అమ్మవారు

**అశ్వారావుపేట రూరల్, జ్యూలై 17 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆషాఢ మాస పర్వదినాలను పురస్కరించుకొని అమ్మవారు శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం నుండి అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కుంకుమ పూజలు, పలు రకాల కూరగాయలతో అమ్మవారికి అలంకరణలు నిర్వహించారు. అమ్మవారికి సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## మీ కళ్ళలో ఆనందం చూడటమే నా లక్ష్యం

**- రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

తల్లాడ, జూలై 17, ప్రభాతవార్త :



మీ కళ్ళలో ఆనందం చూడటమే తన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గోదావరి జలాలు తల్లాడకు చేరుకోగా బిల్లుపాడు వద్ద తల్లాడ నాయకులు పూజలు చేసిన అనంతరం రోడ్డుకు చేరుకోగా అదే సమయంలో ఖమ్మం నుండి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గండుగులపల్లి వెళుతుండగా దివంగత జక్కంపూడి



కృష్ణమూర్తి తనయుడు కాంట్రాక్టర్ కిషోర్ తో పాటు మండల అధ్యక్షులు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు తుమ్మలకు మద్దతుగా నినాదాలు చేస్తుండగా వద్దని వారించగా ఓ రైతు సాగర్ జలాలను తల్లాడ మండలానికి తీసుకువచ్చి మా జీవితాల్లో వెలుగులు నింపారని అనగా మీ కళ్ళలో ఆనందం చూడటం కోసమే సాగర్ జలాలను తీసుకురావడం జరిగిందన్నారు. కార్యక్రమానికి ముందు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయల రాము, గణేశుల రవి, జక్కంపూడి రమేష్, కోడూరు రాము, మాజీ జట్పిటిసి మూకర ప్రసాద్, అయినాల నరసింహారావు, డి. రవీందర్, పొన్నం కృష్ణయ్య, నారపోగు ప్రసాద్ పాల్గొన్నారు.

## ముత్యాల కృష్ణమూర్తి చిత్రపటానికి నివాళులర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు

వైరా జూలై 17 ప్రభాతవార:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామానికి చెందిన ముత్యాల కృష్ణమూర్తి దశదినకర్మలో పాల్గొని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు వారి చిత్రమటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడవద్దు మేమంతా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, కట్ల నాగరాజు, రేచర్ల రాముడు, నాగేశ్వరరావు, పుల్లయ్య, ముత్యాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో 24న జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టులు ప్రదర్శన**

వైరా జూలై 17 ప్రభాతవార్త:

ఈనెల 24న వైరాలో అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో ఉన్న శబరి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగే ఖమ్మం జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు మహాసభను జయప్రదం చేయాలంటూ వైరాలో స్థానిక రింగ్ రోడ్ నుండి పాత సెంటర్ వరకు ,అక్కడ నుండి మరల రింగ్ రోడ్డు వరకు జర్నలిస్టులు ప్రదర్శన నిర్వహించారు .జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టి యు డబ్ల్యూజే ఐజేయు ఎప్పుడు ముందుంటుందని జర్నలిస్టుల ఐక్యతను చాటిచెబుతుందని పలువురు జర్నలిస్టులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త వెంకటేశ్వరరావు, ఏపూరి రాజారావు, మోటపోతుల బాబురావు,పులి




కృష్ణార్జునరావు, గొల్లమందల విజయ్, ఎక్కిరాల శ్రీనివాసరావు, ఆదూరి ప్రేమ్ కుమార్, మెరుగు కృష్ణ ,గద్వాల్ రవీందర్, నల్లమోతు శ్రీనివాసరావు, సూతకాని శ్రీకాంత్, అత్తహుల్ల ,రేచర్ల నాగరాజు, అక్కిశేటి రవితేజ,సత్తెనపల్లి లక్ష్మాచారి, ధర్మపురి రవితేజ, ప్రశాంత్(చేరి ),మోదుగు వినోద్, గొల్లమందల బాబు, దేవ బత్తిని సీతారాములు, పమ్మీ రాజు, గుండ్ల బాబురావు, ఇజ్జ గాని మురళి,తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన కోట మైసమ్మ జాతర వేలం పాటలు

**- ఆరు అంశాలలో ఒకటి మినహా ఐదు అంశాలలో**

**మూడు లక్షల పైగా పెరిగిన ఆదాయం**

కారేపల్లి జూలై 17 ప్రభాతవార్త :

దసరా సందర్భంగా కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో నిర్వహించు జాతర మహోత్సవంలో వివిధ రకాల లైసెన్సులు పొందుటకు సంబంధించి గురువారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలు ప్రశాంతంగా ముగిసాయి. కొబ్బరికాయల వేలం పాటలు వాయిదా పడగా మరో ఐదు అంశాలకు సంబంధించి నిర్వహించిన వేలం పాటలలో గత సంవత్సరం కంటే మూడు లక్షల కు పైగా ఆదాయం లభించింది దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయిసింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువై ఉన్న కోట మైసమ్మ అమ్మవారి దసరా సందర్భంగా నిర్వహించే జాతరలో దుకాణాల ఏర్పాటు చేసుకునేందుకు ఆలయ ఆవరణలో గురువారం దేవాదాయ సిబ్బంది బహిరంగ వేలం నిర్వహించారు. ఆలయ ఈవో వేణుగోపాల చార్యులు అధ్యక్షతన బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. దసరా సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో సెప్టెంబర్ 26 వ తేదీ నుంచి అక్టోబర్ ఆరవ తేదీ వరకు 11రోజులు జరిగే జాతర మహోత్సవంలో వివిధ రకాల లైసెన్సులు పొందుటకు ఆసక్తి గలవారు పాల్గొనాలని దేవాదాయశాఖ ప్రకటన నేపథ్యంలో పలువురు ఉత్సాహవంతులు బహిరంగ వేలంలో పాల్గొనేందుకు వచ్చారు. కాగా వేలంలో మిఠాయిలు అమ్ముకునే లైసెన్స్ హక్కులు లక్ష 42 వేల



రూపాయలకు, గత సంవత్సరం ఆదాయం రాగా ఈ సంవత్సరం నన్నె మోయిన మల్లయ్య రెండు లక్షల పదివేల రూపాయలకు పాడారు. కొబ్బరి చిప్పలు గత సంవత్సరం 64 వేల రూపాయలకు పాడగా ఈ సంవత్సరం 1,81 వేల రూపాయలు కే త్రిమూర్తులు పాడారు. ఐస్ అమ్ముకొని లైసెన్స్ హక్కు గత సంవత్సరం 30 వేలకు వేలం జరగగా ఈ సంవత్సరం 36,500 కు బి లక్ష్మీ దక్కించుకున్నారు. పుట్నాలు, పేలాలు అమ్ముకొనుటకు గత సంవత్సరం 41 వేల రూపాయలు బహిరంగ వేలంలో పాడగా ఈ సంవత్సరం 72 వేల రూపాయలకు నాగరాజు కైవసం చేసుకున్నారు. లడ్డు పులిహారలకు సంబంధించి గత సంవత్సరం 81 వేల రూపాయలకు వేలం జరగగా ఈ సంవత్సరం 1,51 వేల రూపాయలు రంజిత్ కైవసం చేసుకున్నారు. కొబ్బరికాయలు పూజా సామాగ్రి లైసెన్స్ హక్కుల కోసం వేలం నిర్వహించగా గత సంవత్సరం కంటే తక్కువ వేలంపాట రాగ అధికారులు వాయిదా వేశారు. వీటికి సంబంధించిన వేలాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్సా ఫౌండ్రి ట్రస్ట్ చైర్మన్ పరస పట్టాభి రామారావు దేవదాయ శాఖ ప్రత్యేక అధికారి వి ఎల్ వి వెంకట్రావు పంచాయతీ కార్యదర్శి నిరంజన్ కోట మైసమ్మ ఆలయ కార్యనిర్వాహణాధికారి కొండ కింది వేణుగోపాలచార్యులు, జూనియర్ అసిస్టెంట్ పగడాల మోహనకృష్ణ పర్సా లలిత్ సాయికుమార్ ఆలయ పూజారి కైలాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## తూము రంగమ్మకు నివాళులర్పించిన సండ్ర

తల్లాడ, జూలై 17, ప్రభాతవార్త :



గంగదేవిపాడు సొసైటి అధ్యక్షులు తూము భద్రయ్య, నూతనకల్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు ల మాతృమూర్తి తూము రంగమ్మ మొదటి సంవత్సరికం సందర్భంగా గురువారం వారి గృహంనందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని రంగమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, నూతనకల్ మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, వేమిరెడ్డి సీతారామిరెడ్డి, చిట్టా నాగేశ్వరరావు, అడపా వెంకటన్న, అత్తులూరి శ్రీనివాసరావు, తమ్మినేని పాపారావు, ముఖ్య నాయకులు తదితరులున్నారు.

## మండలంలో ఆరోగ్య శిబిరాలు

తల్లాడ, జూలై 17, ప్రభాతవార్త :



మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వైద్యాధికారి డాక్టర్ ఐ. రత్న మనోహర్ ఆధ్వర్యంలో గురువారం ఆరోగ్య శిబిరాలు నిర్వహిచారు. ఈ సందర్భంగా హాజరైన ప్రజలకు వర్షాకాలంలో నీటి నిల్వల వల్ల దోమలు వృద్ధి చెంది, జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా, ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ శ్రీకాంత్, గోపి, మహేష్, నిష్మ, విజయ్, సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, భద్రమ్మ, ఝాన్సీ లక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త లింగాలలో పర్యటించిన అడిషనల్ పీడీ శిరీష

**- డ్రాగన్ ఫ్రూట్ సాగు క్షేత్రస్థాయిలో పరిశీలన**

కామేపల్లి, జూలై 17 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం కొత్త లింగాల లో అడిషనల్ పీడీ శిరీష గురువారం పర్యటించారు. డ్రాగన్ ఫ్రూట్ సాగును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దిగుబడి వివరాలను రైతు నాగేశ్వరరావు ను అడిగి తెలు సుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టికల్చర్ సూపర్వైజర్ విజ యలక్ష్మి,ఏపీఓ అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, టిఏ బావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్...

**సత్తుపల్లి జులై 17 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మండలంలోని జెడ్పీహెచ్ఎస్ బాలికల, రేజర్ల గ్రామంలోనిప్రాథమిక పాఠశాల ను అసిస్టెంట్ కలెక్టర్ లోకల్ బాడీ శ్రీజ ఐఏఎస్ గురువారంసందర్శించారు. ఈ రెండు పాఠశాలల్లో విద్యా బోధన ప్రక్రియను ఆమె పరిశీలించారు.పాఠశాలల్లో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను, పాఠశాల మౌలిక వసతులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలుతీరును కూడా పరిశీలిస్తూ పిల్లలతో పాటు క్రింద



కూర్చొని శ్రీజపాఠశాల భోజనం చేశారు. గత సంవత్సరం కంటే ప్రభుత్వ పాఠశాలలు అడ్మిషన్స్ ను పెంచిన ఉపాధ్యాయులను, ఎంఈఓ ఎన్ రాజేశ్వరరావును అసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ అభినందించారు.

# ఔదార్యం చాటుకున్న రేషన్ డీలర్

**కల్లూరు, జులై 17, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీ పరిధి కప్పల బంధం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ జిల్లెల్ల భాస్కర్ రెడ్డి గ్రామంలో ప్రధాన రహదారి లో గుంతలు ఏర్పడి, వర్షం వల్ల నీళ్ళు నిల్వ ఉండి రవాణాకు, వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉండటం గమనించి తనవంతుగా సుమారు 5 వేల రూపాయలతో 10 ట్రిప్పుల మొరంను తోలించి, గుంతలు పూడ్చి, గ్రామస్తులు చేత శభాష్ అనిపించుకున్నారు. నా ఇల్లు, నా కుటుంబం అనుకునే ఈ రోజుల్లో కూడా తనకున్న దాంట్లో ఊరు కోసం ఖర్చు చేయడం అతని ఔదార్యానికి నిదర్శనం. గ్రామంలో ఉన్న గుంతలు సొంత డబ్బులతో మట్టి తోలించి పూడ్చిన భాస్కర్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం

## - ఎంపిఓ వెంకటేశ్వరరావు

**పినపాక ప్రభాతవార్త, జూలై 17:**

మండల పరిధిలోని గ్రామపంచాయతీల లో నివసించే ప్రజలు సీజనల్ వ్యాధుల భారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీవో వెంకటేశ్వరరావు సూచించారు.ఈ సందర్భంగా ఆయ నఇ బయ్యారం క్రాస్ రోడ్ లో పరిసరాలు బురదమయంగా ఉన్నాయని స్థానికుల నుండి ఫిర్యాదు రావడంతో స్వయంగా ఎంపీఓ వెంకటేశ్వరరావు స్థానిక పంచాయతీ కార్యదర్శి జైపాల్ రెడ్డితో కలిసి నీళ్ళు నిలిచి బురదగా ఉన్న ప్రదేశాలలో మట్టి పోసి నిటీ గుంతలు పుడ్చారు. అనంతరం వర్తక సంఘం అధ్యక్షులు గుండు సురేష్ తో కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపివో మాట్లాడుతూ వ్యాపారస్తులు డ్రైనేజీకి ముందు ఎటువంటి దుకాణాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు.వర్తక సంఘం నూతనంగా ఎన్నికైనందువల్ల ప్రభుత్వ అధికారులకు సహకరించాలని



కోరారు. వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.రోడ్డు కొలతలో ఉన్న దుకాణాలను వెంటనే తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు సురేష్, లక్ష్మణ్, మురళి,భాస్కర్ రెడ్డి, కమలాకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టీ.వెంగళరావు డిమాండ్

**కామేపల్లి, జూలై 17 ప్రభాతవార్త:**

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టీ. వెంగళరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సభ్యత్వ నమోదు, సమస్యల సేకరణ కార్యక్రమంలో భాగంగా గురువారం కామేపల్లి మండలంలో పర్యటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపా ధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని, ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న ఆర్థిక బకాయిలను విడుదల చే యాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు చేపట్టాలని,ఉపాధ్యాయుల సర్దుబాటు కార్యక్రమంలో పారదర్శకత పాటించాలనని అన్నారు.




కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు,ఆశ్రమ పాఠశా లలోని సమస్యలు,సి ఆర్ టిల సమస్యలని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పిఆర్సి వెంటనే ప్రకటించాలని, ప్రభుత్వం యూనియన్ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు బి.నాగు,మండల ప్రధాన కార్య దర్శి బి.దేవేందర్,జిల్లా మండ ల బాధ్యులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాల సభకు భారీగా తరలి వెళ్లిన స్వయం సహాయక సంఘాల సభ్యులు, కాంగ్రెస్ శ్రేణులు

## - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం

## కనకయ్య చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డును

## అందుకున్న ఎస్కె పా రజన్



**కామేపల్లి, జూలై 17 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం తాళ్ల గూడెం,పాత లింగాల తదితర గ్రామాల నుండి స్వయం సహాయక సంఘాల మహిళలు ఇల్లందు సింగరేణి గ్రౌండ్ లో గురువారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరా ల బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లారు.కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి,మాజీ



ఎంపిటిసి లు నల్లమోతు లక్ష్మ య్య,రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, గ్రామ దీపిక ఎర్రబోయిన మంగ ఆధ్వర్యంలో తాళ్లగూడెం గ్రా మ స్వయం కృషి గ్రూప్ సభ్యులు తరలి వెళ్లారు. మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,మార్కెట్ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య, ఏపీఎం శ్యాం కుమార్ ,సి సి లు పాల్గొన్నారు. మహిళా శక్తి సంబరాల బహి రంగ సభలో ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, రెవెన్యూ శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి,పంచాయ తీరాజ్ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా తాళ్లగూడెం గ్రామానికి చెందిన ఎస్.కె పారజన్ నూతన రేషన్ కార్డు ను అందుకోవడం జరిగింది.




# ఆదర్శప్రాయంగా లింగాల నూతన కాంగ్రెస్ కమిటీ

**కల్లూరు, జులై 17, ప్రభాతవార్త:**



ఏఐసీసీ సూచనలు, తెలంగాణా ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాలు అనుసరించి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఖిల్లా కు సంబందించిన మంత్రులు.. ప్రత్యేకించి సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ గైడెన్స్ లో కల్లూరు మండలం లోని సీపీఎం కమ్యూనిస్ట్ ల కంచుకోటను, బిఆర్ఎస్ పార్టీని బద్దలు కొట్టిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి ఆధిక్యం తెచ్చిన నాయక గణం "వర్గ విబేదాలకు అతీతంగా "అసెంబ్లీ ఎన్నికలు లో ఎలా పనిచేసారో అదేవిదంగా మండలం లోనే ఏక అభిప్రాయంగా లింగాల నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీని ఎన్నుకున్నారు. లింగాల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా దేవరపల్లి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా మేకల సురేష్ ని అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ మండలంలోని తొలిసారిగా వర్గ విభేదాలు లేకుండా కలిసి ఏర్పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు తక్కెళ్ళపాటి ప్రసాద్, మద్దినేని లోకం, ఏనుగు సత్యంబాబు, దేవరపల్లి మంగపతి, మద్దినేని శీను, దేవరపల్లి గోపయ్య, తౌడుకట్టల శీను, వై.మురళి, వెంకట్రావు, యూత్ కాంగ్రెస్, మట్టు రామారావు, ప్రసాద్, తాళ్ల వెంకటేశ్వర్లు, మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పడిన నూతన కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే పంచాయతీ ఎన్నికల్లో పంచాయతీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ లేకుండా ఏకగ్రీవంగా గెలవడమే మా ప్రాధాన్యత అని తెలియజేశారు.

# సింగరేణి డైరెక్టర్ ( పా ) గౌతమ్ నీకలిసిన ఐఎన్టీయూసీ బృందం..

**సత్తుపల్లి జూలై 17ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలో డైరెక్టర్ ( పర్సనల్ , అడ్మినిస్ట్రేషన్ , వెల్ఫేర్ ) గాఇటీవలనియమింపబడి మొదటిసారి గురువారంసత్తుపల్లి విచ్చేసిన గౌతమ్ పోట్రు , ఐ.ఏ.ఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ( ఐఎన్టీయూసీ ) సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్, ఐఎన్టీయూసీ బృందం పూల బొకేతో స్వాగతించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం సాధించుటకు ఐఎన్టీయూసీ యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా సింగరేణిలోనే సత్తుపల్లి నుండి అత్యధికంగా సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరుగుతుందని ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి సత్తుపల్లిలో జనరల్ మేనేజర్ నియామకం చేపట్టాలని , జనరల్ మేనేజర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని, ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన పి.వి.ఎన్ కాలనీలో మౌలిక వసతులు మెరుగుపరచాలని ముఖ్యంగా కమ్యూనిటీ హాల్, స్విమ్మింగ్ పూల్, ఓపెన్ జిమ్ మరియు భద్రతా నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు, పలు సమస్యలు పరిష్కరించాలని క్రాంతి కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో రామారావు(ఫిట్ సెక్రటరీ, జే.వి.ఆర్ ఓసి), బాలాజీ(ఫిట్ సెక్రటరీ, కిష్టారం ఓసి), నాగేశ్వరరావు(ఫిట్ సెక్రటరీ, జే.వి.ఆర్ సి.హెచ్.పి) నాయకులు కిషన్ రావు, రఫీ, రషీద్, నాగేందర్, శ్రీనివాసరావు, శ్రీధర్, మోసిన్ పాల్గొన్నారు.



# పేద మహిళలపై దాడి అమానుషం

**- సభ్య సమాజం తలదించుకునేలా ఫారెస్టు దాడులు**

**- అటవిక చర్యలపై కమీషన్లు, గవర్నర్‌కు పిర్యాదు చేస్తాం**

**- గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ శ్రీరాంనాయక్**

**- బూతులుతిట్టి జుట్టుపట్టిలాగి కొట్టారు**

**- బాధితులు బాధితులను పరామర్శించిన గిరిజన సంఘం నేతలు**




**కారేపల్లి జులై 17 ప్రభాతవార్త :**

కారేపల్లి మండలం మాణిక్యారరావ్రరబోడు ఊటవాగు ప్లాంటేషన్ మహిళ పోడుదారులపై ఫారెస్టు అధికారుల దాడి అమానుషమని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి రమావత్ శ్రీరాంనాయక్ అన్నారు. ఫారెస్టు అధికారుల దాడుల బాధితులను గురువారం గిరిజన సంఘం నాయకులు పరామర్శించారు. పోడు జరిగిన ఘర్షణపై వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫారెస్టు సెక్షన్ అఫీసర్ చక్రవతి తమను బూతులు తిట్టారని, పోడు మీ అయ్య జాగిరా...చెప్పరాని మాటలు అన్నారని, ప్రయివేటు భాగాలపై చేసివేస్తూ నెట్టి, జుట్టు పట్టి కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. పోడులో సగం ప్లాంటేషన్ కు సగం సాగుచేసుకోవచ్చు అనే ఒప్పందంతో తమ సాగు పోడును ప్లాంటేషన్ ఇచ్చామని ప్లాంటేషన్ వేసిన తర్వాత తమను పట్టించుకోలేదన్నారు.తమ భుక్తిని లాక్కొని తమపైనే దాడులకు దిగుతున్నారన్నారు. ఎఫ్‌డీవో తో చర్చించిన గిరిజన సంఘం నేతలు మహిళ పోడుదారులపై మగ ఫారెస్టు అధికారుల దాడులపై ఫారెస్టు డివిజనల్ అధికారి వెంకట్‌నాయక్‌తో గిరిజన సంఘం నాయకులు మాట్లాడారు. కారేపల్లి ఎఫ్ఆర్వో కార్యాలయంలో రేంజర్ పీ.ఏప్రాప్రొడిటర్స్‌తో చర్చించారు. ఫారెస్టు దాడులను గిరిజన సంఘం నాయకులు నిరసించారు. సమస్య పరిష్కారం దిశగా కాకుండా కొందరు అధికారులు జఠిలం చేసే విధంగా దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఏ అధికారంతో పోడుదారులపై దాడులు చేస్తారని ప్రశ్నించారు. అనంతరం ఫోనులో ఎఫ్‌డీవో తో గిరిజన సంఘం నేత రమావత్ శ్రీరాంనాయక్ మాట్లాడారు. మహిళలపై దాడి చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చర్చలకు పిలిచి అకారణంగా రెచ్చకొట్టుడు, దాడులకు పాల్పడటంతో ఏమిటని ప్రశ్నించారు. పోడుదారులకు ఒప్పదం ప్రకారం న్యాయం చేయాలన్నారు. దాడులకు పాల్పడిన వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అటవిక చర్యలపై కమీషన్లు, గవర్నర్‌కు పిర్యాదు చేస్తాం మహిళలని చూడకుండా ఇష్టం వచ్చినట్లు అటవిక దాడులకు పాల్పడిన ఫారెస్టు అధికారులపై ఎస్టీ కమీషన్, మానవహక్కుల కమీషన్, మహిళ కమీషన్ తోపాటు గవర్నర్‌కు పిర్యాదు చేయనున్నట్లు గిరిజన సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాంనాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం లు అన్నారు. కారేపల్లిలో వారు విలేకరులతో మాట్లాడుతూ పోడుదారులపై ఎలాంటి దాడులు చేయబోమని మంత్రి సీతక్క తెల్పిన అధికారులు అతి ఉత్సహంతో ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ప్లాంటేషన్ ప్రాంతంలో పోడు సాగుస్తున్న వారిపై 2003, 2022 సంవత్సరాలలోనే కేసుసైతం నమ్మోదెనాయన్నారు. ఆ పోడు బాధితులదేనని ఎఫ్ఆర్‌సీ కమిటీ సైతం సర్వే చేసిందన్నారు. మాణిక్యారం ఎర్రబోడు పోడుదారులపై దాడుల విషయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా తీసుకవెళ్లనున్నట్లు తెలిపారు. పోలీసులు కూడా అధికారుల పక్షం వహించవద్దన్నారు. దాడులపై ముందు పిర్యాదు చేసిన బాధితుల పిర్యాదుపై కాకుండా, ఫారెస్టు వారు ఇచ్చిన పిర్యాదుపై కేసులు పెట్టం న్యాయం కాదన్నారు. పక్షపాతం లేకుండా వ్యవహరించాలని కోరారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్‌సింగ్, అదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, గిరిజన సంఘం నాయకులు బాదావత్ శ్రీను, భూక్యా కృష్ణనాయక్, అజ్మీర శోభన్‌నాయక్, లావుడ్యా రవి, గుగులోత్ నాగేశ్వరరావు, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, అన్నారపు కృష్ణ, ముక్కా సీతారాములు, ఐద్వా మండల కార్యదర్శి కే.ఉమావతి తదితరులు పాల్గన్నారు.

# త్వరితగతిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన**

**- ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు రాష్ట్ర నాయకురాలు పగడాల మండలం**

**కారేపల్లి జూలై 17 ప్రభాతవార్త :**

ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని పర్సా ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల అన్నారు.సింగరేణి మండలంలోని సీతారాంపురంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు పరస ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు, కాంగ్రెస్ రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు దరి చేరాలనేదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కొంటు న్నపద్దెనిమిది నెలలుగా అన్ని వర్గాల ప్రజలకు సహాయ సహకారాలు అందజేస్తుందన్నారు. ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త,నాయకుడు ఒక సైనికునిలా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గుండ్ల జగన్నాథం,సుడిగాలి ఉపేందర్, సుడిగాలి విష్ణు,సురేందర్ రెడ్డి,అజ్మీర్య ఈరియా, చావా శ్రీను, ఉప్పునూరి పద్మ, వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రెటరీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.


# బచ్చోడులో ధనలక్ష్మీఎంటర్ ప్రైజెస్ దుకాణంలో తక్కువ ధరలకే అగ్రికల్చర్ వస్తువులు

**- పరిసర ప్రాంతాల్లో ఉన్న రైతులకు మరింత రాయితీ ఇస్తామని తెలిపిన యజమాని**

**- ప్రారంభంనుండే చుట్టుపక్కల ప్రజల అదరణ పొందుతున్న ధనలక్ష్మీ దుకాణం.!!**

**తిరుమలాయపాలెం, జూలై 17(ప్రభాతవార్త) :**




బచ్చోడు గ్రామం బస్టాండ్ సెంటర్ ఖమ్మం నుండి కాకరవాయి ప్రధాన రహదారి వెంబటి నిర్వహించిన ధనలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ దుకాణం ప్రారంభించినప్పటినుండే చుట్టుపక్కల ప్రజల నుండి మంచి ఆదరణ పొందుతున్న దుకాణమని, రైతులకు, చుట్టుపక్కల ప్రజలకు అతి తక్కువ ధరలకే ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు అగ్రికల్చర్ వస్తువును అందిస్తున్నమన్నారు షాప్ యజమాని రంగాపురం ఉపేందర్ తెలిపారు. షాపు నిర్వహించిన తేదీ నుండి నాలుగో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, ఉపేందర్ గురువారం రైతుల మరో గొప్ప శుభవార్త ను తెలియజేశారు. అగ్రికల్చర్ వాటర్ పైపులతోపాటు మరే ఇతర వస్తువులైన రైతులకు 20 రాయితీ ఇస్తామని తెలిపారు. సూర్యాపేట, ఖమ్మం ధరలకే ప్రతి వస్తువు వారి షాపువద్ద లభిస్తాయని తెలిపారు. వీధిలైట్లు, సీలింగ్ ఫ్యాన్లు, టేబుల్ ఫ్యాన్లు, ఎయిర్ కూలర్స్, ప్రతి వస్తువు మా షాపులో ప్రత్యేకమైన ధరలకు లభిస్తాయని, అధిక ధరలతో కొనుగోలు చేసిన వస్తువులపై గ్యారెంటీ కూడా లభించునని తెలిపారు. పని చెయ్యని ఎలక్ట్రానిక్ వస్తువులు తక్కువ ధరలకే రిపేర్ చేస్తామని, ఇట్టి అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలకు వినియోగించుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9133926983 నెంబర్‌ను సంప్రదించమని వారు కోరారు.




# పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్ డిమాండ్**

**నేలకొండపల్లి, జూలై 17 ప్రభాతవార్త :**



విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన 8 వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పి సుధాకర్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్లు సకాలంలో విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ప్రభుత్వ అసమర్ధతకు అద్దం పడుతుందన్నారు. కళాశాలలో విద్యార్థులకు అవసరమైన కనీస మోలిక సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థుల అవస్థలు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో పాలిటెక్నిక్ కళాశాలలో స్పోర్ట్స్ ఫీజుల పేరుతో విద్యార్థులపై భారాలు మోపుతున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగం, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, నాణ్యమైన విద్యను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా రంగ సమస్యల పరిష్కారానికి రానున్న కాలంలో ఉద్యమాలను ఉధృతం చేయాలని ఆయన విద్యార్థులకు పిలుపు నిచ్చారు. అనంతరం జూనియర్, డిగ్రీ కళాశాలల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జూనియర్ కళాశాల కమిటీ అధ్యక్ష , కార్యదర్శులుగా హర్షిత్, రామ్ చరణ్ తేజ్, గర్ల్స్ కన్వీనర్, కో కన్వీనర్ గా మాధవి, నిఖితలతో పాటు మరో 21 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. డిగ్రీ కళాశాల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా ఉదయ భాస్కర్, ఇంద్రతేజ్, రాజా, ప్రవీణ్, సహాయ కార్యదర్శిగా కార్తీక్, ఉపాధ్యక్షులుగా అశోక్, సాయి, గర్ల్స్ కన్వీనర్, కో కన్వీనర్ గా సాత్విక, నేహా, నందిని, యామిని, అనూష లతో పాటు మరో 21 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గాదె వరుణ్ కుమార్, చాపల వెంకటేష్, నాయకులు సాయి, కొమ్ము మహేష్, ప్రవీణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ముదిగొండ మండల నూతన కార్యదర్శిగా శ్రీనివాసరావు



**ప్రభాతవార్త ముదిగొండ :**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన మండల కార్యదర్శిగా ముదిగొండ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు రావులపాటి శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ముదిగొండ లోని స్థానిక నవతేజ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ మండల మహాసభలో ఈ నిర్ణయం తీసుకున్నారు. శ్రీనివాసరావు ముదిగొండ మండల నూతన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా పలువురు శ్రేయోభిలాషులు సానుభూతిపరులు సీనియర్ నాయకులు ఇతర పార్టీ నాయకులు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం..

**పండుగలా ఇందిరా మహిళాశక్తి సంబురాలు**

**పాలేరుతో తల్లికీ, కొడుకుకు ఉన్న సంబంధం నాది**

**రావణాసుర పాలనకు చరమగీతం పాడారు**

**ప్రజాప్రభుత్వంలో అంతా సంక్షేమమే**

**మహిళలు ఆర్థికంగా స్థిరపడాలి**

**రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




**కూసుమంచి, జులై 17 (ప్రభాతవార్త) :**
మహిళల ఆర్థిక సాధికారతే రాష్ట్ర ప్రభుత్వం లక్ష   ్యమని, ఏ దిశగా దృఢ సంకల్పం తో ప్రభు త్వం పనిచేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఆవరణలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి పాలేరు నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ బీమా, ప్రమాద బీమా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంతో తల్లికి కొడుకుకి ఉన్న అవినాభావ సంబంధం తనకు ఉందన్నారు. మీ దీవెనలతో 18 నెలల క్రితం ఇక్కడి నుంచి కనీవిని ఎరుగని మెజారిటీ తో నన్ను గెలిపించారన్నారు. రావణాసుర పరిపాలన వద్దు అని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కి అధికారం కట్టబెట్టారన్నారు. పేదోడికి భరోసా ఇవ్వడంలో ఆనాటి ప్రభుత్వం విఫలమైందని, కానీ పేదవాడి పక్షపాతిగా ఈ 18 నెలల నుంచి ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అన్నారు. పేదవాడి పక్షపాతిగా ఎలా నడుచుకుంటున్నమో చెప్పడానికే రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఆనాటి ప్రభుత్వం బెల్ట్ షాపులు పెట్టి ప్రోత్సహిస్తే, మీరు ఎంచుకున్న ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులను ఇచ్చిందని మంత్రి అన్నారు. రెండు రోజుల క్రితమే రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తుంగతుర్తిలో ప్రారంభించుకున్నామన్నారు. 5 లక్షల 65 వేల కొత్త రేషన్ కార్డులను ఈ ప్రభుత్వం ఇస్తుందని, 16 లక్షల మంది పేర్లు రేషన్ కార్డుల్లో చేర్పులు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆనాటి ప్రభుత్వం పదేళ్ళలో 90 వేల ఇండ్లు మంజూరు చేసి, 60 వేల ఇండ్లు మాత్రమే పూర్తి చేసిందని, మిగతా 30 వేలు మొండి గోడలతో అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. అంటే సగటున గడిచిన పదేళ్లలో ఆనాటి ప్రభుత్వం హయంలో ఏడాదికి కేవలం 6 వేల ఇళ్లు మాత్రమే పేదలకు ఇచ్చారన్నారు. ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వంలో మొదటి విడతలోనే ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా రాబోవు మూడు విడతల్లోనూ అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, ఎవరూ కూడా ఇల్లు రాలేదని ఆభద్రతకు లోను కావొద్దన్నారు. పాలేరు నా ఇల్లు ప్రతీ ఒకరికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని మంత్రి అన్నారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా పేదవాడు ఐతే చాలు ఇందిరమ్మ ఇళ్లు, సంక్షేమ పథకాలను అందించే బాధ్యత తనదని తెలిపారు. గత ప్రభుత్వం రైతుని రాజు చేస్తామని చెప్పి పదేళ్లలో కేవలం రూ.17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 10 నెలల్లోనే 20 వేల కోట్లకు పైగా రైతు రుణమాఫీ చేసి చూపిందన్నారు. రైతు భరోసా ను ఎకరాకు 10 వేల నుండి 12 వేలకు పెంచి, 9 రోజుల్లోనే 9 వేల కోట్లను రైతు ఖాతాల్లో జమ చేసిందన్నారు. సన్నాలకు మద్దతు ధర తోపాటు, 500 రూపాయల బోనస్ ఇచ్చి రైతును రాజు చేసింది. నిరుద్యోగ యువతకు అన్న మాట ప్రకారం 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. రాబోయే కొద్ది కాలంలోనే మరిన్ని ఉద్యోగాలు ఇస్తామని, కేవలం రెండేళ్ల లోనే లక్ష ఉద్యోగాలు ఇస్తామని, ఇలా దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం, చివరికి కేంద్ర ప్రభుత్వం కూడా ఇవ్వలేదని మంత్రి తెలిపారు. హాస్టల్ లలో మెస్ ఛార్జీలు 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచి, పిల్లలకు మంచి ఆహారం అందిస్తున్నామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే వంట గ్యాస్ సిలండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు మన ప్రభుత్వం పెంచిందన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మన ప్రభుత్వ లక్ష   ్యమని అన్నారు. ధాన్యం కొనుగోలు, ఆర్టీసీ అద్దె బస్సుల బాధ్యత నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇవ్వాలన్నదే మన ప్రభుత్వం ధ్యేయమని తెలిపారు. మహిళా సంఘాల నుంచే ఆడబిడ్డలు ఇందిరమ్మ ఇళ్లు కట్టు కోవడానికి రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, పాలేరు నియోజకవర్గంలోని 4585 మహిళా సంఘాలకు 5 కోట్ల 62 లక్షల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. గత సంవత్సరం మొదలైన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అంచెలంచెలుగా ఎదిగి, ఎన్నో విజయాలు సాధించిందన్నారు. అద్దె ఆర్టీసీ బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, స్త్రీ టీ, షీ రాక్స్ కేంద్రాలు ఎన్నో ఏర్పాటయి, మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి, ఆర్థిక సాధికారత దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. రుణాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ 14 జూలై న సీఎం తుంగతుర్తి లో ప్రారంభించారన్నారు. జిల్లాలో 19 వేల 400 పై చిలుకు కొత్త కార్డులు ఇస్తున్నామన్నారు. కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ప్రతి నెల అందిస్తున్నామన్నారు. అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, సంక్షేమ గురుకులాల్లోనూ పిల్లలకు సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గంలోని 4585 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 62 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను, లోన్ భీమా క్రింద 56 మంది సభ్యులకు గాను రూ. 44.90 లక్షల చెక్కును సభ్యుల సంఘాలకు, ప్రమాద బీమా కింద 5 గురు సభ్యుల నామినీ ఖాతాల్లో 10 లక్షల చొప్పున 50 లక్షలు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో ఎన్. సన్యాసయ్య, డీఎం సివిల్ సప్లయీస్ శ్రీలత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, నియోజకవర్గ మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పీఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు

# చట్టాలపై అవగాహన అవసరం

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త**
ఖమ్మం నగరంలో దానవాయిగూడెంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలను ఉద్దేశించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్మం కార్యద కె.వి చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, బాలికలు వారి పై జరుగుతున్న అకృత్యాల్ని అప్రమత్తంగా ఉండాలని గుడి టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి వివరించారు ఎవరైన ఏదైన కేసులలో బాధితులయితే వారికి ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని అలాగే ప్రభుత్వ పథకాలను అర్హత కలిగిన పేదలకు అందేలా చూస్తామని తెలిపారు. నియ్భ చట్టం గురించి వివరిస్తు ఫోన్లకు (అకర్షితులు కావద్దని, శ్రద్ధగా



చదువుకోవలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో (పిన్సిపల్ ఖివిజయదుర్గ మరియు పారా లీగల్ వలంటీర్లు నాగమణి, కొమలత పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల పరిష్కారం కోసం 90 రోజుల పాటు మధ్యవర్తిత్వం డ్రైవ్

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్**

**కొత్తగూడెం లీగల్, జులై 17 ప్రభాతవార్త:**



జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించడానికి జులై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు 90 రోజులపాటు మధ్యవర్తిత్వం డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్, కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశం కోసం మీడియేషన్ అనే పేరుతో ఈ డ్రైవ్ ను నల్సా, న్యూఢిల్లీ మరియు సుప్రీంకోర్టు యొక్క మీడియేషన్ అండ్ కన్సిలేషన్ ప్రాజెక్ట్ కమిటీ సంయుక్తంగ నిర్వహిస్తుందని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా కక్షి   దారులకు డబ్బు, సమయం మరియు సత్వర న్యాయ పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ఈ మధ్యవర్తిత్వంలో వివాహ బంధానికి సంబంధించిన వివాదాలు, ప్రమాద క్లైమ్ లు, గృహహింస కేసులు, చెక్ బౌన్స్ కేసులు, సివిల్ మరియు క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, రుణ రికవరీ కేసులు మొదలైన కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కావున కక్షి   దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మహిళల్లో రక్త హీనతను నివారించాలి

**జిల్లా వైద్య ఆరోగ్యం శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి**



**ఖమ్మం జూలై 17, ప్రభాతవార్త:**
మహిళల్లో రక్త హీనతను నివారించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి అన్నారు. ఐ.డి.ఓ.సి. లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్. చందు నాయక్ ఆధ్వర్యంలో బస్తీ దవఖాన డాక్టర్లకు ప్రత్యేకంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి పలు సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల వైద్య సేవల నిమిత్తం ప్రత్యేకంగా బస్తీ దవఖానాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగా బస్తీ దవఖానాల్లో ఓపీ, ప్రాథమిక రోగ నిర్ధారణ పరీక్షలు, గర్భిణీలు, బాలింతలకు పరీక్షలు, టీకాలు వేయడం, కుటుంబ నియంత్రణ కౌన్సెలింగ్, రక్త హీనత, షుగర్, బీపీ, క్యాన్సర్ పరీక్షలు, ఇతర ప్రాథమిక చికిత్సలు, ఆరోగ్య పరిరక్షణ, అవగాహన, చైతన్యంతో కూడిన అనేక రకాల వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు సమయం ప్రకారం ప్రజలకు అందుబాటులో వుండి సేవలు అందించాలని అన్నారు ప్రజల నుండి కంప్లైంట్స్ వస్తే చర్యలు తీసుకుంటామని, ఓ.పి. తగ్గకుండా ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ చందు నాయక్ ను డైరెక్టర్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ వారి ఆదేశానుసారం జిల్లా డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. గా నియమితులైన సందర్భంగా బస్తీ డాక్టర్లు ఘనంగా సన్మానించారు. డా. చందు నాయక్ నియామకం వల్ల నాకు అదనంగా బలం చేకూరిందని, వైద్య సేవల్లో వారి అపార అనుభవం ఖమ్మం జిల్లా ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా వుంటుందని, వారి నిబద్దత, నైపుణ్యం చాలా ప్రత్యేకమైనదని, అన్ని విషయాల్లో వైద్య ఆరోగ్యాశాఖ రాష్ట్రంలోనే ముందు వరసలో ఉండడానికి అవకాశం ఏర్పడిందని ఈ సంధర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డెమో సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్, ఎన్.హెచ్.ఎం.డి.పి.ఎం. దుర్గ, బస్తీ డాక్టర్లు పాల్గొన్నారు.